RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 256, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 21 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## ఇక సిద్ధం కండి, పార్టీ నేతలకు కేటీఆర్ కీలక పిలుపు..!!

ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదు



రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది

2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉంది

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి హత్య... ఏడుగురి అరెస్టు

హిందూ యువకుడు దీపూ చంద్రదాస్ హత్య



స్పందించిన బంగ్లాదేశ్ యూనస్ ప్రభుత్వం

రాపిడ్ యాక్షన్ బెటాలియన్ అరెస్టు చేసిందన్న ప్రభుత్వం

## గువాహటిలో అతిపెద్ద టెర్మినల్‌ని ప్రారంభించిన ప్రధాని మోదీ




భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్

ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుంది.

# 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ సీరియస్!

- ★సర్పంచ్ ఎన్నికలు..
- ★ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష
- ★సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారంటూ సీరియస్
- ★భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదని సీఎం రవంత్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం



హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం ముగిసింది. ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులు దాదాపు విజయం సాధించారు. అయితే, పంచాయతీ ఎన్నికలపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేపట్టారు. ఈ క్రమంలో పలు జిల్లాల నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. మిగతా..2లో

## చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృదికి బాటలు వేస్తాయి




అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం

పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి


త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

అమరావతి: చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. మిగతా..2లో




## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

- గొప్ప నాయకులకు కులాలను ఆపాదించవద్దు
- పొట్టి శ్రీరాములును ఒక కులానికి పరిమితం చేయడంపై ఆవేదన
- ఉభయగోదావరి జిల్లాల్లో అమరజీవి జలధార ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రూ.3,050 కోట్ల వ్యయంతో సురక్షిత తాగునీటి పథకం
- బూర్గుల, పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకున్న ఉపముఖ్యమంత్రి



## బీజేపీలో చేరిన సినీ నటి ఆమని...

ప్రజా సేవకు అంకితమవుతానని వ్యాఖ్య

- తెలంగాణ బీజేపీలో చేరిన సీనియర్ నటి ఆమని
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- మోదీ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానన్న ఆమని

# చర్యలు తీసుకుంటే జగన్ అడ్రస్ గల్లంతే

- కిరాయి గ్యాంగ్‌లపై చర్యలు తీసుకుంటే జగన్ అడ్రస్ గల్లంతేనన్న పవన్
- అవసరమైతే యోగి ఆదిత్యనాథ్ తరహా విధానాలు అమలు చేస్తామని స్పష్టీకరణ
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్




అమరావతి: వైసీపీ అధినేత జగన్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని వారు ఇప్పుడు మళ్లీ వస్తామంటూ బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. కిరాయి గ్యాంగ్‌లపై రాజకీయంగా చర్యలు తీసుకుంటే, అప్పుడు జగన్ ఎక్కడుంటారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అవసరమైతే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మిగతా..2లో

## ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..



- నేడు తెలంగాణ భవన్ కు బీఆర్ఎస్ అధినేత!
- సాగునీటి హక్కుల కోసం కేసీఆర్ సమరశంఖం
- నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్ష, కార్యవర్గ సంయుక్త భేటీ

హైదరాబాద్: ఎన్నికల్లో ఓటమి తర్వాత ఫాంహౌస్‌కే పరిమితమైన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తున్నారు. చాలా రోజుల విరామం తర్వాత ఆయన రేపు (ఆదివారం) తెలంగాణ భవన్‌కు రానున్నారు. రాష్ట్ర సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్షం, మిగతా..2లో

## మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయి

బెంగాల్ ప్రభుత్వం చొరబాటుదారులను కాపాడుతోంది


- బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ.. మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు
- అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని విమర్శ



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లోని నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేకపోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ మిగతా..2లో

# కమ్మేసిన మంచు దుప్పటి.. చిమ్మ చీకట్లలోనే ఢిల్లీ

- ★ఉత్తర భారతంపై పొగమంచు దుప్పటి కమ్మేసుకుంది
- ★ఊపిరి సైతం పీల్చుకోలేని స్థితిలో ఢిల్లీ ప్రజలు
- ★రెడ్ అలర్ట్ నుంచి ఆరెంజ్ అలర్ట్‌కు
- ★ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో.. రహదారుల్లో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి



ఢిల్లీ: ఉత్తర భారతంపై పొగమంచు దుప్పటి కమ్మేసుకుంది. దేశ రాజధాని సహా పంజాబ్, హర్యానా, ఇటు ఉత్తర్‌ప్రదేశ్, ఈశాన్య మధ్యప్రదేశ్ సహా బిహార్ రాష్ట్రాలపై ప్రభావం చూపెడుతోంది. ఢిల్లీలో శనివారం తెల్లవారు ఝామున మిగతా..2లో



## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది - సోనియా గాంధీ

- బలహీనపరిచేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్ది కాలంగా అనేక ప్రయత్నాలు చేసింది
- మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసింది
- గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర

# 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ సీరియస్!

మొదటి పేజి తరువాయి

వివరాల ప్రకారం.. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్, పాలమూరు, నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలకు పీసీసీ క్లాస్ ఇచ్చినట్టు తెలిసింది. 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఎన్నికల సందర్భంగా రెబల్స్‌ను బుజ్జగించకపోవడం.. సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారంటూ సీరియస్ అయినట్టు తెలిసింది. కాగా, భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదని సీఎం రవంత్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు.. ఎల్లుండి మధ్యాహ్నం పీసీసీ ఛీఫ్, మంత్రులతో సీఎం లంచ్ మీటింగ్ ఉండనుంది. పంచాయతీ ఎన్నికల ఫలితాలను నేతలు విశ్లేషించుకోనున్నారు. మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. అలాగే, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

### హస్తం జోరు..

ఇదిలా ఉండగా.. తెలంగాణలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పల్లెల్లోనూ ఘనవిజయాన్ని సాధించి జయకేతనం ఎగురవేసింది. మూడు విడతల ఫలితాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుని తన తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. తొలి, రెండో దశ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ.. మూడో విడతలోనూ అదే జోరును ప్రదర్శించింది. మూడో విడతలో 4,159 స్థానాలకు గాను 2,286 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 1,142 స్థానాలతో సరిపెట్టుకోగా.. బీజేపీ 242 స్థానాల్లో, సీపీఐ 24, సీపీఎం 7, ఇతరులు 479 స్థానాల్లో గెలుపొందారు. రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా.. ఒక్క సిద్దిపేట జిల్లా మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు గాను.. తుది లెక్కల ప్రకారం కాంగ్రెస్ 7,010 స్థానాల్లో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మద్దతుదారులు మొత్తం 3,502 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ 688 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి కీలక జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లింది. మూడో విడతలో అత్యధికంగా 85.77 శాతం పోలింగ్ నమోదైంది. మూడు విడతలు కలిపి రాష్ట్ర సగటు పోలింగ్ 85.30 శాతంగా నమోదైంది.

# ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరగనుంది. ఈ భేటీలో ప్రధానంగా తెలంగాణ సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన ప్రజా ఉద్యమంపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 45 టీఎంసీలకే అంగీకరించి తెలంగాణకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు ఈ విషయంపై మౌనంగా ఉన్నారని కేసీఆర్ ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు, పార్టీ ప్రక్షాళన, సంస్థాగత బలోపేతంపైనా కేసీఆర్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. చాలాకాలం తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు వస్తుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# కమ్మేసిన మంచు దుప్పటి.. చిమ్మ చీకట్లలోనే ఢిల్లీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలో శనివారం తెల్లవారు ఝామున 8గం. సమయంలోనూ చిమ్మచీకట్లు నెలకొన్నాయి. అతి సమీపంలోని వాహనాలు సైతం కనిపించని పరిస్థితి కనిపించింది. వాయు కాలుష్యానికి పొగమంచు తోడు కావడంతో ఊపిరి సైతం పీల్చుకోలేని స్థితిలో ఢిల్లీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రెడ్ అలర్ట్ నుంచి ఆరెంజ్ అలర్ట్‌కు మార్చింది వాతావరణ శాఖ. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితులు రోజంతా నెలకొంటాయని నగర వాసులను హెచ్చరిస్తోంది. మరోవైపు.. యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌లలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను కంటిన్యూ చేస్తోంది. రాజధానిలో శనివారం ఉదయం 7గం. సమయంలో ప్రగతి మైదాన్ భైవర్ మార్గ్ వద్ద ఏక్యూఐ 433గా రికార్డు కావడం గమనార్హం. ఐటీవోలో 439, ఆనంద్ విహర్‌లో 423, జహంగీర్‌పూరీలో 420, నెహ్రూ నగర్‌లో 418, వాజిర్‌పూర్‌లో 417, పంజాబీ బాగ్‌లో 423, రోహిణిలో 407గా ఏఐక్యూ నమోదు అయ్యింది. ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ మొత్తంగా 380గా ఉండి 'వెరీ పూర్' కేటగిరీలో కొనసాగుతోంది. పొగమంచు కారణంగా రోడ్డు, రైలు, వాయు మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో.. రహదారుల్లో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. అలాగే రాజధాని రీజియన్ నుంచి 30 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్నింటిని రీషెడ్యూల్ చేసే యోచనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంచువల్ల ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాలు రద్దు అయ్యాయి. మరికొన్ని ఆలస్యంగా నడుస్తాయని ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ప్రయాణికులను అసౌకర్యానికి గురి చేయొద్దని.. విమాన ప్రయాణాల అంతరాయాల విషయంలో తగిన మార్గదర్శకాలు పాటించాలని ఇటు పౌర విమానయాన శాఖ.. అటు డీజీసీఏ ఎయిర్‌లైన్స్‌లకు హెచ్చరికలు జారీ చేశాయి.

# మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయి

మొదటి పేజి తరువాయి

ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని అన్నారు. మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమతా బెనర్జీ పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చర్యలు తీసుకుంటే జగన్ అడ్రస్ గల్లంతే

మొదటి పేజి తరువాయి

అవసరమైతే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహా విధానాలు అవలంబించడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ జగన్‌పై విమర్శలు గుప్పించారు. "విదేశాల్లో కూర్చుని మాట్లాడేవారిని, ఇక్కడుండి మేమొస్తే అంటూ బెదిరించే వారిని ఏం చేయాలి?" అని పవన్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరించిందని, చిన్న వయసులోనే పిల్లల మనసుల్లో కులాల పేరుతో విషబీజాలు నాటడం సమాజాన్ని వెనక్కి నెట్టడమేనని విమర్శించారు. తాను ప్రజల మధ్య ఉండే వ్యక్తినని, ఇంట్లో కూర్చుని రాజకీయాలు చేయనని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మక సూచనలను స్వాగతిస్తుందని, అదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోదని పవన్ కల్యాణ్ తెలిపారు. 'అమరజీవి జలధార' ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని, ఇది ఏ ఒక్క కులానికో, వర్గానికో సంబంధించింది కాదని, ప్రజలందరి ప్రాజెక్ట్ అని ఆయన స్పష్టం చేశారు.

# చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృదికి బాటలు వేస్తాయి

మొదటి పేజి తరువాయి,

'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి పనిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు. రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మంత్రులందరూ కృషి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

తాళ్లపాలెం: ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, అందులో ప్రజలు భాగస్వాములైతేనే అది శాశ్వతమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఏపీని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తాం. ఇప్పటికే సచివాలయంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం వదిలిన 86 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు. ప్రస్తుతం 26 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. అవసరమైతే 100 రథాలు ఏర్పాటు చేసి పొడిచెత్త సేకరిస్తాం" "మీరు ఇచ్చిన పొడిచెత్తకు డబ్బు కూడా ఇస్తాం. ఇంట్లో చెత్త ఊడ్చి రోడ్డుపై వేయడం మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి. రోడ్లు కూడా మనవే. అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తారు. ఇంట్లో చెత్తను మీరే కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చు. పట్టణాల్లో 5 లక్షల ఇళ్లలో, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారు చేయాలనేది లక్ష్యం. వీలున్న ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## నాంపల్లిలో కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుమలగిరి, మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసుల విచారణలో భాగంగా ఆయన వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు, రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదైనవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో న్యాయమూర్తి ఎదుట రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ ప్రక్రియ పూర్తయింది. ముఖ్యమంత్రి హాజరు కావడంతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్య ప్రజలను కోర్టు హాలు సమీపంలోకి అనుమతించలేదు.

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు.. రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది: కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్య

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ రేపు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు. అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సొంత పార్లమెంటు స్థానాన్ని కూడా గెలిపించలేకపోయారని విమర్శించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు అని ఆయన అన్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లల్లో జరుగుతున్నాయో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లును రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ అని ఆయన ఆరోపించారు. సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుంది రేవంత్ రెడ్డేనని అన్నారు. తాను ముఖ్యమంత్రి ఇంట్లోని మహిళలు, పిల్లలు, మనవడి గురించి మాట్లాడనని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వలె తాను కుటుంబ సభ్యుల గురించి మాట్లాడి చిల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు: డీకే శివకుమార్

కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన నాయకత్వ పోరు మరోసారి బహిర్గతమైంది. సరైన సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, తనను ఢిల్లీకి పిలుస్తామని పార్టీ అధిష్ఠానం తెలిపిందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారం వెల్లడించారు. ఈ పరిణామంతో సీఎం మార్పుపై జరుగుతున్న చర్చకు మరింత బలం చేకూరినట్లయింది. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల తర్వాత అధిష్ఠానంతో సమావేశం ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు శివకుమార్ స్పందించారు. "ఎప్పుడు ఢిల్లీ వెళ్లాలో మా ఇద్దరికీ హైకమాండ్ ఫోన్‌లో తెలియజేసింది. పిలుపు వచ్చినప్పుడు మేమిద్దరం కలిసి వెళతాం. ఆ విషయాన్ని మీడియాకు చెప్పకుండా దొంగచాటుగా వెళ్లాల్సిన అవసరం లేదు" అని ఆయన అన్నారు. అయితే, మంగళవారం తాను అధికారిక పనుల మీద ఢిల్లీ వెళుతున్నానని శివకుమార్ తెలిపారు. నదుల అనుసంధానంపై కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటానని చెప్పారు. ఈ సందర్భంగా మహదాయి, కృష్ణా జలాలు, మేకెదాటు, అప్పర్ భద్ర ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళతానని, అవసరమైతే ప్రధానిని కూడా కలుస్తానని వివరించారు. ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని, అధికార పంపకాల ఒప్పందం ఏదీ లేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో డీకే శివకుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, "ముఖ్యమంత్రి, నేను, హైకమాండ్ ఒక ఒప్పందానికి కట్టుబడి ఉన్నాం" అని శివకుమార్ స్పష్టం చేశారు. దీంతో కర్ణాటక సీఎం కుర్చీ వివాదం ఇప్పుడు అధిష్ఠానం చేతుల్లోకి వెళ్లినట్లయింది.

## మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది: సజ్జల

అమరావతి: వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు. జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

## గువాహటిలో అతిపెద్ద టెర్మినల్‌ని ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గౌహతి లోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్చిడ్' అనే కాన్సెప్ట్ తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానాశ్రయంగా రూపొందింది. 1.4 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (శనివారం) గౌహతిలోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్చిడ్' అనే కాన్సెప్ట్ తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానాశ్రయంగా రూపొందింది. చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. కాంగ్రెస్ నాయకుడు గోపీనాథ్ బార్డోలోయ్ కు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం భారతరత్నను ప్రధానం చేసింది. లక్ష దేశీయ మొక్కలతో కూడిన 'స్కై ఫారెస్ట్' ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తుంది. డీజీయాత్ర సౌకర్యం, ఫుల్ - బాడీ స్కానర్లు, అత్యాధునిక సెక్యూరిటీ వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ ఆగ్నేయ ఆసియాకు గేట్ వేగా, ఈశాన్య భారత్ కి ఏవియేషన్ హబ్ గా ఉండలానే లక్ష్యంతో నిర్మించినట్లు తెలుస్తుంది.

## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది

ఇంటర్నెట్ డెస్క్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్ది కాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందన్నారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. 20ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారిన వారి జీవితాలకు ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ ఇచ్చిందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరు తొలగించడమే కాకుండా పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియా గాంధీ దుయ్యబట్టారు. ఎటువంటి చర్చ లేకుండా, ఎవర్నీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియా గాంధీ పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి హత్య... ఏడుగురి అరెస్టు

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో 27 ఏళ్ల హిందూ యువకుడు దీపూ చంద్రదాస్ హత్య కేసులో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. ఆందోళనకారులు దీపూను తీవ్రంగా కొట్టి చంపిన నేపథ్యంలో ఈ ఘటనపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువత్తాయి. దీంతో తాత్కాలిక యూనస్ ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది. తమ ప్రభుత్వ హయాంలో మూకదాడులకు చోటు లేదని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు పేర్కొన్నారు. దీపూను హత్య చేసిన నిందితులకు కఠిన శిక్ష విధిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో జరుగుతున్న అల్లర్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ దర్యాప్తు చేస్తోందని అన్నారు. ప్రజలంతా సంయమనం పాటించి, మూక దాడులకు, హింసకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దీపూ హంతకులను బంగ్లాదేశ్ రాపిడ్ యాక్షన్ బెటాలియన్ అరెస్టు చేసింది. అరెస్టైన వారిలో లిమోన్ సర్కార్, తారెక్ హొస్సేన్, మానిక్ మియా, ఇర్షాద్ అలీ, నిజుముద్దీన్, అలోమ్‌గిర్ హొస్సేన్, మీర్జా హొస్సేన్ అకోన్ ఉన్నారు. ఈ దుర్ఘటన మైమెన్‌సింగ్ జిల్లాలోని వాలుకా ప్రాంతంలో చోటుచేసుకుంది. ఇక్కడే దీపూ చంద్ర దాస్ హత్యకు గురయ్యాడు.

## ఇక సిద్ధం కండి, పార్టీ నేతలకు కేటీఆర్ కీలక పిలుపు..!!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పంచాయితీ ఎన్నికలు పూర్తి కావటంతో ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలో జరిగే మంత్రివర్గ భేటీలో వీటి పైన నిర్ణయం తీసుకోనున్నారు. అటు చాలా రోజుల తరువాత మాజీ సీఎం కేసీఆర్ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కాగా.. ఈ సమయంలోనే మాజీ మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసారు. పార్టీ నేతలు.. కేడర్ కు కీలక పిలుపునిచ్చారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో వ్యాఖ్యానించారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## బీజేపీలో చేరిన సినీ నటి ఆమని...

### ప్రజా సేవకు అంకితమవుతానని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ బీజేపీలో సినీ గ్లామర్ మళ్లీ తెరపైకి వచ్చింది. అలనాటి ప్రముఖ హీరోయిన్ ఆమని ఈరోజు కాషాయ కండువా కప్పుకున్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నటి ఆమని మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న మంచి పనులకు ఆకర్షితురాలై బీజేపీలో చేరినట్లు తెలిపారు. "భారతీయులం అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది. మోదీ గారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరాను. ఆయన సనాతన ధర్మం కోసం ఎంతో పాటుపడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పోరాటాలపై నెమ్మదిగా స్పందిస్తున్న బీజేపీ, ఇప్పుడు అనూహ్యంగా సినీ తారలను చేర్చుకోవడంపై దృష్టి పెట్టడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా విజయశాంతి, జయసుధ, జీవితా రాజశేఖర్ వంటి వారిని పార్టీలోకి ఆహ్వానించింది. కొందరు అగ్ర హీరోలతో బీజేపీ జాతీయ నేతలు భేటీ కావడం, దర్శకుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే, వీరిలో విజయశాంతి తిరిగి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు మళ్లీ సినీ ప్రముఖులను చేర్చుకోవడం వెనుక బీజేపీ వ్యూహం ఏమిటనే దానిపై చర్చ జరుగుతోంది. ఆమని బాటలోనే మరికొందరు నటీనటులు బీజేపీలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

అమరావతి: మహనీయులకు, గొప్ప నాయకులకు కులాలను అంటగడితే మనం ఎప్పటికీ భారతీయులుగా ఎదగలేమని, కేవలం కులాల సమూహంగానే మిగిలిపోతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి వారు అందరి కోసం ఆలోచించిన గొప్పవారని, వారిని కులాలకు అతీతంగా చూడాలని సూచించారు. గతంలో తాను పొట్టి శ్రీరాములు జయంతి నాడు నివాళులు అర్పించేందుకు వెళ్తే, ఆయన విగ్రహం ఒక ఆర్యవైశ్య సత్రం వద్ద ఉందని చెప్పారని, ఆ రోజు తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలందరి కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని ఒక కులానికి, నెల్లూరు జిల్లాకు పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు. తెలుగువారంతా ఏకం కావాలని ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసిన బూర్గుల రామకృష్ణారావు, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తనకు ఎంతో ఇష్టమైన నాయకులని, వారి త్యాగాలను స్మరించుకుంటూనే ఈ పథకానికి ఆ పేరు పెట్టినట్లు స్పష్టం చేశారు.

# చేనేత కార్మికులకు చేయూత నివ్వాలి

## - టి ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు చేయూత నివ్వాలి చేసిన అవసరం ఎంతైనా ఉంది అని టి ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. టెస్కో చేనేత వస్త్రంల ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ స్టాల్ ను శనివారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థ) వారిచే





టిఎన్జీవోస్ భవన్, వీడిఓస్ కాలనీ నందు చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ను టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో చేనేత కార్మికులకు తోడ్పాటుగా అత్యంత నాణ్యతతో కూడిన చేనేత వస్త్రాలను అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం నుండి 40 శాతం తగ్గింపు



అవకాశం కల్పించారని, ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు ఉపయోగించు కోవాలని గుంటుపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, సహాయ కార్యదర్శి భూస చంద్రశేఖర్, తాళ్లూరి శ్రీకాంత్, ఆయుష్ ప్రకాష్, ఐ.ఎన్.టి.సి రాష్ట్ర నాయకురాలు పద్మ, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు భవాని, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల కు ముక్కోటి ఏకాదశి ఆహ్వానం పత్రిక అందజేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అధికారికంగా పాల్గొన్నాలని ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ,



ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి తుమ్మల సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడేలా అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

## - పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేడు (21 వ తేదీన) జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం అండ్ కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సూచించారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

### అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ

### మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు

### రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు.మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహన దారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు.

# పాడే పట్టి, కన్నీటి వీడ్కోలు



కూసుమంచి,పాలేరు, ఖమ్మం , నేటి శుభోదయ ::: రాజకీయం అంటే కేవలం పదవులు, అధికార దర్పం మాత్రమే కాదు, అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ





నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

### అధికార హోదా మరచి

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

### పాలేరు శోకసంద్రం

సీనియర్ నాయకులు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఖమ్మం పెద్ద ఆసుపత్రిలో అడుగు అడుగున నిర్లక్ష్యమే

## సిపిఐ నేత మహమ్మద్ సలాం ఘాటు విమర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఒక పథకం ప్రకారంగా ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ ను నిర్లక్ష్యం చేస్తున్నారని, డాక్టర్ లను భర్తీ చేయకుండా రోగులను నిర్లక్ష్య సమాధానాలతో బయటకి పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం పేర్కొన్నారు. శనివారం సిపిఐ ప్రతినిధి బృందం ఖమ్మం పెద్ద ఆసుపత్రిని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పలు ఆసక్తికర విషయాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పాలకులు అధికారులు ఒక పథకం ప్రకారంగా ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం అందుబాటులో లేకుండా చేయటమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం జిల్లా సెంటర్ లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గుండె, కిడ్నీ, లివర్, గ్యాస్, న్యూరో డాక్టర్లు లేరు దీనికి మరి పేరుకి మెడికల్ కాలేజీ అటాచ్డ్ అని, ఎమర్జెన్సీ కేసులు వస్తే కేవలం దెబ్బతగిలినా వారికి వైద్యం జరుగుతుంది. మిగతా జబ్బులకి కేవలం బిపి టాబ్లెట్ లతో పని నడుపుతున్నారు అని విమర్శించారు. వారంలో ఎమర్జెన్సీ పేరుతో 2 రోజులు కావలిసిన వాళ్ళుకు గుండె డాక్టర్ బయట నుండి వచ్చి కేవలం చెకప్ చేసి వెళ్తారు, స్వయంగా రోగులకు స్టాఫ్ సిబ్బంది ఎందమ్మ మీరు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చూపించుకోండి ఇక్కడ ఇంతే ఉంటుంది అని, డాక్టర్ ఏరి అంటే వచ్చే సమయానికి వస్తారు వాళ్ళ ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి మాకేం చెయ్యమంటావ్ ఉంటే ఉండండి మీ ఇష్టం అంటూ రోగులకు ప్రైవేట్ హాస్పిటల్స్ కెళ్ళి మలుపుతున్నారు. పోరాటల గడ్డ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంకా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ఉన్న జిల్లా సెంటర్లో నిత్యం అభివృద్ధి గురించి మాట్లాడే పాలకులు కేవలం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేసుకోలేరా అని సలాం ప్రశ్నించారు. అన్ని రకాల పరికరాలు (మెషినరీ వస్తువులు) ఉన్న టెక్నిషియన్ లేరని పేరుతో బయటికి రాయటం చిన్న చిన్న రిపేర్లు ఉన్నాయని పేరుతో టెస్టుల కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో పంపియటం మందులు ఎమర్జెన్సీ అని పేరుతో బయటియి రాస్తున్నారు. అన్ని బయటికి రాసి వైద్యం అంత బయట జరిగితే ప్రభుత్వ హాస్పిటల్ లో జరుగుతున్న పరిణామాలు పత్రికల ద్వారా మహిళల వేధింపులు డ్యూటీ లో ఉన్న వారిని నా మాట వినవా అంటూవాళ్ళని వేధించటం జరుగుతున్నాయని దాని మీద మాత్రం ఎటువంటి యాక్షన్స్ తీసుకొనడం లేదని బయటికి రాకుండ తులం పలం ఇచ్చేసి నోర్లు మూపిస్తున్నారని లేబర్ కాంట్రాక్ట్, సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్ట్, ఫుడ్ కాంట్రాక్ట్, ఎలక్ట్రీషియన్స్ వీళ్ళదే రాజ్యం ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సృష్టించి సిబ్బందితో కలిసి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తు న్నారని ఒక్క సారి మురుగుదొడ్లు పరిస్థితిని ఎన్ని తాళాలు వేసి ఉంటున్నాయి, ఎన్ని తీసి ఉంటున్నాయి, ఎంత మంది ఇబ్బంది పడుతున్నారో ఒక్క సారి రోగుల గోశ వాళ్ళ నోటుతో వింటే అర్థం అవుతుందనీ సలాం అన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చెయ్యాలని ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా లో ఉన్నా ముగ్గురు మంత్రులు ప్రెస్టేజ్ గా తీసుకోవాలని రాష్ట్ర అభివృద్ధి ఏందో ఖమ్మం హాస్పిటల్ తోనే చూపించాలని 24 గంటలు టెక్నీషియన్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది పై విచారణ జరిపించాలని, మహిళలను వేధిస్తున్నారని వచ్చే ఆరోపణలపై విచారణ జరిపించాలని లేకపోతే ఖచ్చితంగా హాస్పిటల్ ను అధికారులను ముట్టడిస్తాం అని సలాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేషీధర్, జాల నర్సింహారావు, ఎస్ కే చానా, శేఖర్ , నర్సింహచారి, ఎస్ కే రహమాన్, ముజమ్మిల్, దుర్గా నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

## బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 20 నేటి శుభోదయ: రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన అదనపు కలెక్టర్ అంకిత్,అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి,ఇతర అధికారులతో కలిసి నిజామాబాద్ నగర శివార్లలో తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా సమీపంలోని సుఖ్ జిత్ స్టార్చ్ మిల్ వద్ద,బోధన్ రోడ్డు లోని ఎన్.ఎన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల ప్రధాన రహదారులను సందర్శించారు.పై ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి పోలీస్,రోడ్లు-భవనాలు,పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు.ముఖ్యంగా బోధన్ రోడ్ ఎన్.ఎన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వద్ద గడిచిన మూడు సంవత్సరాల వ్యవధిలోనే రోడ్డు ప్రమాదాలలో 19 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా ప్రమాదాల తీవ్రతపై కలెక్టర్ ఒకింత ఆందోళన వెలిబుచ్చారు.రాష్ట్రంలో రోడ్డు ప్రమాద ఘటనలలో





అత్యధిక మరణాలు చోటుచేసున్న వాటిలో నిజామాబాద్ జిల్లాలోని ఈ ప్రాంతం 20వ స్థానంలో ఉందన్నారు.సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి,రోడ్డు విస్తరణ పనులు జరిపించాలని ఆర్ అండ్ బీ,పోలీస్ అధికారులకు సూచించారు.రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలన్నారు.మానిక్ బండార్ సమీపంలోనే కాకుండా,జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మూల మలుపులు,కల్వర్టులు,ఎత్తుపల్లాలు,రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా,ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు.బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ,ఎం.వీ.ఐ డి.శ్రీనివాస్,ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్,ఈదార్ మేనేజర్ హర్ష తదితరులు ఉన్నారు.

# 23న సిరివెన్నెల సంగీత విభావరి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సహ సమర్పణలో ఈ నెల 23న ఖమ్మం వర్తక సంఘం భవన్ లో సినీ సంగీత విభావరి జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్షులు డి.రవీంద్ర ఫణి తెలిపారు. ఆరోజు సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రముఖ గాయనీ గాయకులచే సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

## జిల్లా పాలనాధికారికి అభినందలు తెలిపిన రెడ్ క్రాస్ బృందం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 20 నేటి శుభోదయ: జిల్లా పాలనాధికారి,రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ టి.వినయ్ కృష్ణ రెడ్డి ఐ.ఏ.ఎస్ ని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు,రెడ్ క్రాస్ బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మూడు విడతల గ్రామ పంచాయితీ ఎన్నికలు దిగ్విజయంగా నిర్వహించినందుకు పూల మొక్క ఇచ్చి అభినందించారు.అలాగే రెడ్ క్రాస్ చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకొని రెడ్ క్రాస్ బృందాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్,కోశాధికారి కరిపే రవీందర్,జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త అబ్బాపూర్ రవీందర్,పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ పాల్గొన్నారు

## "మీ డబ్బు - మీ హక్కు"ను సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ అంకిత్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 20 నేటి శుభోదయ: వివిధ కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరకమైన ఆస్తుల కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన 'మీ డబ్బు - మీ హక్కు' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన "మీ డబ్బు - మీ హక్కు" శిబిరంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు,ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం గత నవంబర్ నెల 1వ తేదీ



నుండి ప్రస్తుత డిసెంబర్ 31వ తేదీ వరకు "మీ డబ్బు - మీ హక్కు" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రజలు తమకు చెందవలసిన అన్ క్లెయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు,షేర్లు,డివిడెండ్లు,మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు,బీమా రాబడులు మొదలైన ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించబడుతోందని తెలిపారు.అన్‌క్లెయిమ్ చేయని ఆర్థికపరమైన ఆస్తులపై హక్కు కలిగిన వారు ధృవీకరణ పత్రాలతో సంబంధిత బ్యాంకులు,ఆర్థిక సంస్థలను సంప్రదించి తమ నిధులను తిరిగి క్లెయిమ్ చేసుకోవాలని సూచించారు.బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్.బి.ఐ ఉద్గమ్ వెబ్ సైట్(http://udgam.rbi.org.in)ద్వారా తెలుసుకుని సులభంగా పొందవచ్చని అన్నారు.ఈ శిబిరంలో ఆర్.బీ.ఐ ఎల్.డీ.ఓ ఎస్.రాములు, ఎస్.ఎల్.బీ.సీ మేనేజర్ ప్రకాష్,ఎస్.బీ.ఐ ఆర్.ఎం కే.మహేశ్వర్,ఎ.జీ.ఎం రవికిరణ్,లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నగేష్,వివిధ బ్యాంకుల మేనేజర్లు,అధికారులు,వినియోగదారులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: కేశంపేట మండలం పోమాల పల్లి గ్రామంలో 2006-2007 లో 7 వ తరగతి చదివిన మిత్రుడు గత కొద్ది రోజుల నుంచి మిత్రుడు వడ్ల మహేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నాడు అని తెలిసి గ్రామానికి చెందిన 7వ తరగతి బాల్యమిత్రులు హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కు వెళ్లి అతనికి ధైర్యం చెప్పి, కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్యపడవద్దని అండగా ఉంటామని చెప్పి వారికి ఆర్థిక సహాయం గా 34 వేల రూపాయలు అందజేశారు.త్వరగా కోలుకొని తమతో కలిసి జీవించాలని భగవంతుని కోరుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, కంచుకోట సురేష్, నర్సింలు మహారాజ్, చాకలిశేఖర్, చాకలి కృష్ణ, మరియు మిత్రులు పాల్గొన్నారు.

## విస్సన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన

### శాసన సభ్యులు గౌతు శిరీష



విస్సన్నపేట : నేటి శుభదయ(ప్రతినిధి కమలాకర్): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బద్దె గారి ఆత్మీయ విందులో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష విసన్నపేట విచ్చేసిన సందర్భంగా స్థానిక మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆహ్వానం మేరకు పార్టీ కార్యాలయాన్ని సందర్శించటం జరిగింది ఈ సందర్భంగా టిడిపమండల అధ్యక్షులు గౌతు శిరీష దంపతులకు సాయిబాబా చిత్ర పటం బహుకరించిన రాయల సుబ్బారావు అనంతరం స్థానిక నేతలతో ముచ్చడిస్తూ పార్టీ కార్యాలయం చూస్తుంటే చాలా అహ్లాధకరంగా ఉందని కితాబు పలికారు అనంతరం మీడియా సమావేంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్ట పడి ఈ రోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు కృత్షతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాల సమయసారనినీ త్వరలో మార్పిస్తాం

### ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్ఎఫ్ఎస్ బల్లేపల్లిలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కార్యక్రమం ప్రారంభానికి అతిథిగా వచ్చిన సింగల్ శ్రీపాల్ రెడ్డి కి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు . సైన్స్ ఫెయిర్ ప్రారంభ అనంతరం ఖమ్మం లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు . పాఠశాల ప్రిన్సిపాల్ తుమ్మల దుర్గా నాయకత్వంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గురుకుల సాంప్రదాయం ప్రకారంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ముఖ్యంగా సమయసారని మార్చడం కోసం త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు . అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితం కావాలని బోధనేతర పనులకు ఉపాధ్యాయులకు సంబంధం ఉండకూడదని వారు కోరారు . జీరో వన్ జీరో ద్వారా వేతనాలు ఇప్పిస్తామని హాస్టళ్లకు కేర్ టేకర్లను నియమిం చేందుకు కృషి చేస్తానని వారు పేర్కొన్నారు . వారి వెంట పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు (వై వి), ఇతర నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు , రెబ్బ శ్రీనివాసరావు , లింగం సతీష్ , జ సోమల పెన్షనర్ల సంఘం నాయకులు కందుల వెంకట నర్సయ్య తదితరులుపాల్గొన్నారు.పాఠశాలప్రధానోపాధ్యాయులు తుమ్మల విజయదుర్గ , ఉపాధ్యాయులు కిరణ్మయి , సుమతి , జ్యోతి లు పాల్గొన్నారు .



# ఉండ్రుశ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### ఏసుక్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గం

### ఏసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

### డాక్టర్ కాప మురళీకృష్ణ నూతి సత్యనారాయణ




వైరా నేటి శుభోదయ: వైరాలో లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ కంటి హాస్పటల్ నందు ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి



అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా శాంతి సోదర భావం పెంపొందిలా జరుపుకోవాలని అన్నారు ప్రపంచం లోనిక్రైస్తవులందరూ క్రిస్మస్ కోసం ఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని వారు



తెలిపారు మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని తెలిపారు మానవులకు ఏది చేయాలని బోధించాడు దాన్ని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు పండుగ కాంతులు జీవితంలో నిండాలంటే మనలో క్రీస్తును నింపుకోవాలని వారన్నారు. ఈ సందర్భంగా ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 150 మంది పేద వృద్ధులకు వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందించారు తొలుత ఫాస్టర్ రెవరెండ్ వివిఎన్ లాజరస్ యపప్రాస్ పాస్టరేట్ చైర్మన్ సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి నిర్వాహకులు బోధన చేసి కేక్ కట్ చేసి అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏదు నూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు క్లబ్బుల సెక్రటరీలు కోశాధికారులు చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ ఉయ్యూరి రామకృష్ణ గద్దె నీరజ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మార్కెట్



కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత జాల మహాలక్ష్మి మరికంటి రాంగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు రంగా జనార్దన్ రావు గుమ్మ రోశయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ స్థాయి పోటీలకు మన విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శనివారం ఖమ్మం నగరం





బల్లేపల్లి లోని ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్లో జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 900 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కు రావడం మన పిల్లల సృజనాత్మకతకు నిదర్శనమని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనల వల్ల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తల్లిదండ్రులు పడిన కష్టాలను చూసి కొంత మంది ఆడపిల్లలు ఆలోచించి వ్యవసాయ పనులను ఒకే యంత్రం చేసేలా తయారు చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విజ్ఞానాన్ని




వినియోగిస్తూ చిన్న, చిన్న యంత్రాలను విద్యార్థులు తయారు చేయడం మంచి పరిణామం అని అన్నారు. దేశ మాజీ రాష్ట్రపతి మహనీయులు అబ్దుల్ కలాం చిన్నతనంలో సరిగ్గా ఆహారం లేకపోయినా బాగా చదువుకొని దేశ అత్యున్నత స్థాయికి చేరుకున్నారని, అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు గొప్ప



గొప్ప ఆలోచనలు చేయాలని, కలలు కనండి, వాటిని సాకారం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్య లేకపోతే ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఉపయోగం ఉండదని, మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. విద్యా ప్రమాణాలు పెరగడానికి ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు అందించాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యా బోధనలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయాలని మంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో




ఎటువంటి అవసరం ఉన్న వెంటనే విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ను సంప్రదించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కార్యక్రమానికి 900 పైగా ఎగ్జిబిట్స్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలో సైంటిఫిక్ టెంపర్ పెంపు కోసం ఇటువంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్స్ ఉపయోగపడ్తాయని అన్నారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మన చదువు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఆలోచించాలని, పాఠశాలలో చదివిన పరిజ్ఞానం ప్రాక్టికల్ గా ఎక్కడ ఎలా వాడాలి అనే అంశాన్ని విద్యార్థులు లోతుగా ఆలోచించాలని, అప్పుడే చదువు మనకు బాగా ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఈవో చైతన్య జైని, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో మెరిసిన ఆణిముత్యం

### ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆటో డ్రైవర్ బిడ్డ

వైరా నేటి శుభోదయ: చదువుకు పేదరికం అడ్డు కాదని వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యువతి మాగంటి సుమతి నిరూపించింది.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. ఖమ్మం జిల్లా వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన మాగంటి బలరాం,సులోచన దంపతులు తండ్రి ఆటో డ్రైవర్ గా తల్లి వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నారు.వీరికి కుమార్తె కుమారుడు ఉన్నారు.కుమార్తె మాగంటి సుమతి స్వగ్రామైన వల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఏడు వరకు,ఎనిమిది నుంచి పది వరకు మండల పరిధిలోని పాలడుగు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యనభ్యసించారు.కుమార్తె సుమతి చదువు పట్ల మక్కువ చూపించడంతో తల్లిదండ్రులు కష్టపడి ఆమెను ప్రోత్సహించారు. బాసర ట్రిబుల్ ఐటీలో ఇంటర్ బీటెక్ పూర్తి చేసిన సుమతి టీజీపీఎస్సీ పై మాకుసుమతి టీజీపీఎస్సీ పై మక్కువ చూపించింది. ఎటువంటి కోచింగ్ సెంటర్లకు వెళ్ళకుండా ఇంటి దగ్గరే చదువుకుంటూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఉద్యోగ నియామక పరీక్షకు హాజరై రాష్ట్రస్థాయిలో 3127 వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్



ఫోర్ లో 8వ ర్యాంకు, ఎస్సీ కేటగిరి లో 57వ ర్యాంక్ సాధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న విడుదల చేసిన గ్రూప్ 3 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైంది. నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తక్కువ వయసులో ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు స్థానికులు పలువురు ప్రముఖులు గ్రామ సర్పంచ్ మన్నెం హనుమంతరావు,వేమూరి పుల్లారావు లు హర్షం వ్యక్తం చేశారు. చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని, తన చదువుకు అమ్మ నాన్న లే ప్రోత్సహించారని, భవిష్యత్తులో ఐఏఎస్ లక్ష్యంగా పెట్టుకున్నానని కలెక్టర్గా పలువురికి సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. తండ్రి బలరాం మాట్లాడుతూ ఇద్దరు పిల్లల్ని మనోధైర్యం కోల్పోకుండా ఉన్నత విద్య కోసం కష్టపడి చదివించానని, కుమార్తె సుమతి చిన్నతనం నుండి చదువులో మంచి ర్యాంకులు సాధించిందని ఆమె పట్టుదల చూసి ఉన్నత విద్య చదివించేందుకు సహాయం చేశామని, తన కుమార్తె కలెక్టర్గా చూడడమే తన ఆశని తెలిపారు.



## ఓవర్సీస్ స్కాలర్షిప్ కొరకు ఆన్లైన్ దరఖాస్తు సమర్పించాలి

### - జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్

### విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీ లలో అడ్మిషన్ పొంది ఉన్న మైనారిటీ విద్యార్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, పార్శీలు) సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కొరకు ఆన్లైన్ చేసిన దరఖాస్తులను 2026 జనవరి 31 లోగా సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్య మంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్షిప్ ఆర్థిక సహాయం కోసం విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయుటకు ఇంజనీరింగ్ డిగ్రీలో 60 శాతం, డాక్టరేట్ చేయుటకు పీజీలో 60 శాతం మార్కులు వచ్చి 2025 జూలై 1 నుండి 2025 డిసెంబర్ 31 వరకు అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్, సౌత్ కొరియా ల్లోని విశ్వ విద్యాలయాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాసుదారుల కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, www.telanganaepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని ఆన్లైన్ లో సమర్పించిన దరఖాస్తును సంబంధిత ధృవీకరణ పత్రాలతో జతచేసి 2026 జనవరి 31 లోపు ఖమ్మం కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గిరిజనమోర్చారాష్ట్ర ఉపాధ్యక్షులుగా...



### పాయం వెంకయ్య...

### హర్షం వ్యక్తం చేసిన నేతలు.

వి.ఆర్.పురం,డిసెంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పాయం వెంకయ్య, నియామకం పట్ల గిరిజన మోర్చా రాష్ట్ర బి.జె.పి,పార్టీ సీనియర్ నాయకులు,కారం ధారయ్య,మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్,హర్షం వ్యక్తం చేశారు.శనివారం,ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,నిరంతరం ప్రజాసేవలో ఉంటూ,ఏజెన్సీలో నాలుగు సంవత్సరాలుగా గిరిజన, గిరిజనేతర, ప్రజలకోసం,పోలవరం నిర్వాసితుల కోసం,ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని,వారు గుర్తు చేశారు.బి.జె.పి!పార్టీ ద్వారా ప్రజల అభివృద్ధికి,భారతీయ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు.పాయం వెంకయ్యతో పాటు కారం సీత,రామన్న దొర,కుంజ సత్యనారాయణమ్మ, రాష్ట్ర గిరిజన మోర్చా కమిటీలో స్థానం కల్పించినందుకు,సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర బి.జె.పి,అధ్యక్షులు, పి.వి.ఎన్. మాధవ్,కి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు,కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కూనవరం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు, పేర్కొన్నారు.ఈ ప్రెస్ నోట్ విడుదల చేసిన వారిలోప్రధాన కార్యదర్శి సీమడబోయిన వెంకన్న,పునుకు పాటి ఏసు కుమార్,కోవాల రాజా,తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను, నిర్మాణ పనుల పురోగతిని, ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను సంబంధిత అధికారుల నుండి మంత్రి తుమ్మల వివరంగా తెలుసుకున్నారు. ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు పేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమంలో భాగమని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పనులు ఆలస్యం కావడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా వెంటనే చర్యలు





తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని, అలాగే ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ని తక్షణమే ఈ అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇండ్లను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఉన్న లోపాలు, నిధుల సమస్యలు, కాంట్రాక్టర్ సంబంధిత అంశాలు తదితర విషయాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, అవసరమైన చోట అదనపు నిధులు, సాంకేతిక సహాయం లేదా పరిపాలనా అనుమతులు అవసరమైతే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని మంత్రి తుమ్మల సూచించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు.



## కారంపూడి పి.హెచ్. సి ఆధ్వర్యంలో జడ్పీ విద్యార్థులతో పల్స్ పోలియో ర్యాలీ




నేటి శుభోదయ 20 డిసెంబర్ పలనాడు జిల్లా కారంపూడి : ఈ నెల 21వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్థానిక పి. హెచ్. సి ఆధ్వర్యంలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులతో శనివారం కారంపూడి లో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి. హెచ్. సి వైద్యఅధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ లక్ష్మి మౌనిక ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ రెండు చుక్కలు చిన్నారుల జీవితానికి వెలుగులు అని ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల అందరికి తల్లితండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కారంపూడిలో పోలియో చుక్కలు వేయడానికి కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సూపెర్వైజర్ మల్లయ్య, జడ్పీ హైస్కూల్ హెచ్. ఎం శేషిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఎం. లాలు నాయక్, హెల్త్ సూపెర్వైజర్ పఠాన్. మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.




# నిండు జీవితానికి రెండు చుక్కలు!...

## మీపిల్లల ఆరోగ్యం!... మీచేతుల్లో!...

## సర్వం సిద్ధం!.. - డాక్టర్ ఆర్ నీలుఫర్...

వి.ఆర్.పురం డిసెంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి)ఒకనిండు జీవితానికి రెండుచుక్కల,పల్స్ ఫోలియో,కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశామని,మీ పిల్లల సంరక్షణ మీ చేతుల్లోనే ఉందని,ప్రతీ ఒక్క పిల్లలకు పోలియో చుక్కలు వేయించి సహకరించాలని, రేఖపల్లి, పి.హెచ్.సి, డాక్టర్ ఆర్.నీలుఫర్,ఆయుర్వేద డాక్టర్ స్వర్ణలత,



కోరారు.శనివారం,రేఖపల్లి,పి.హెచ్.సి,లో పల్స్ ఫోలియో కార్యక్రమం పై,నేటిశుభోదయ ప్రతినిధితో కొద్దిసేపు డాక్టర్ ఆర్.నీలుఫర్, ఆయుర్వేదడాక్టర్స్వర్ణలత,ఈసందర్భంగా, మాట్లాడుతూ, సున్నంమట్కా,ధర్భలంక, నాగేంద్రపురం,సోడి పహాడ్,తదితర ఇంటిరీయల్ గ్రామాల్లో కూడా ఏర్పాట్లు చేశామని తెలిపారు.రేఖపల్లి, పి.హెచ్.సి,కి సంబంధించి,53 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారని ఎవరి బాధ్యతల్లో వారు విధులు నిర్వహిస్తున్నారని,వివరించారు. ఏ.ఎన్.ఎం,లు 9 మంది!,ఎం.ఎల్.హెచ్.పి,లు 4 గురు,! విధుల్లో అంకిత భావంతో పని చేస్తున్నారని చెప్పారు.ఎం.పి.హెచ్.ఏ!




లు,(ఎమ్)4 ఉన్నారని ఎవరి భాధ్యతలు వారు చేసుకొంటున్నారని సూచించారు. పి.ఎన్.ఎం,!ఒకరు(1)ఎం.పి.హెచ్.ఎస్,(ఎఫ్)ఒకరు ఈరేఖపల్లి,పి.హెచ్.సి,లో ఉన్నారని,చెప్పారు. స్టాఫ్ నర్సులు ముగ్గురు,



పార్మసిస్టు ఒకరు,ల్యాబ్ టెక్నీషియన్లు,(ఎల్,టి,లు) ఇద్దరు, విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు.మొత్తం55 సెంటర్లలో పల్స్ పోలియో



పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.బస్ షెల్టర్లు,అంగన్వాడీ పాఠశాలలు,పంచాయతీ కార్యాలయాలు,హెల్త్ సబ్ సెంటర్లు, డోర్,"టూ"డోర్,ఏర్పాట్లు ఉన్నాయని చెప్పారు.వారం రోజులుగా! ప్రచారం చేశామని ప్రజలకు కనక్టయ్యే విధంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశామని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గతవారం రోజులుగా,అవకాశం ఉన్న అన్నీ మార్గాల ద్వారా ప్రచారం నిర్వహిచామని,అందరూ పల్స్ పోలియో పై మంచి అవగాహన కలిగిన ఉన్నారని చెప్పారు.స్టాఫ్ నుండి అద్భుతమైన సహాకారం ఉందని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా విజయవంతంగా పల్స్ పోలియో,కార్యక్రమం సక్స్ స్,చేస్తామని,వివరించారు.ఆన్లైన్ సిస్టం కొన్ని ప్రాంతాల్లో సిగ్నల్స్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని,పైఅధికారులతో చర్చించి వాటిని అధిగమించి విధులునిర్వహిస్తామని అన్నారు. చైల్డ్ వారల్ డ్రాప్స్,కూడా వదిలి పెట్టకుండా వేస్తామని సూచించారు. ఈఅద్భుతమైన,ఆదర్శవంతమైన,కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

### రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి : తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

### జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి

ఖమ్మం , నేటి శుభోదయ ::: రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026




పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారులు, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని అన్నారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని మంత్రి తెలిపారు.



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరు లోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థలను



భాగస్వామ్యం చేయాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని మంత్రి అన్నారు. రోడ్డు



ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, హిట్



అండ్ రన్ క్రింద ప్రభుత్వ ఎక్గ్రేషియా కొరకు జిల్లా నుండి 25 క్లెయిమ్ లు ఆన్లైన్ ద్వారా సమర్పించినట్లు, వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వాహనాల విషయమై, ఫిట్ నెస్ లేని వాహనాలు, ఎంత కాలం నుండి ఉన్నవి, 6 నెలలకు పైగా ఫిట్ నెస్ లేకుండా ఉన్న వాహనాలు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను ప్రతిబింబించిన స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్-2025

### అబ్బురపరిచిన బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు

### అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శన

### ఇన్స్పైర్ -2025 ను ప్రారంభించిన యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్

### భవిష్యత్తులో సైంటిస్టులుగా మారి సమాజానికి సేవలు అందించాలి : తుమ్మల యుగంధర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఇన్స్పైర్ సృజనాత్మకతను ప్రతిబింబించాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ ఇన్స్పైర్లో ఎగ్జిబిట్స్ అబ్బురపరిచాయి.



అణువు నుంచి అంతరిక్షం దాకా బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు వారిలో దాగివున్న సృజనకు దర్పణం పట్టాయి. విజ్ఞాన శాస్త్రంలోని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఆరోగ్యం, రవాణా మార్గాలు, అంతరిక్షం, సూర్య కుటుంబం,ప్రజల జీవన విధానం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సోలార్ ఎనర్జీ, గ్లోబల్ వార్మింగ్, నదులు, అడవుల ప్రస్థానం తదితర విభాగాలలో 200 కి పైగా సైన్స్ నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. తాము ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ వివరాలను విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా వివరించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ఇన్స్పైర్లో హైడ్రో ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎగ్జిబిట్ ను చింతనిప్పు అభయ్



కృష్ణ, కార్బన్ ప్యూరిఫికేషన్ ఎగ్జిబిట్ ను ఎం కార్తికేయ, రైన్ డిటెక్టర్ ను జి ఆద్య, వేస్ట్ మేనేజ్మెంట్ ఎగ్జిబిట్ ను పి పవిత్ర, థర్మల్ పవర్ స్టేషన్ ఎగ్జిబిట్ ను పి ప్రణీత శ్రీ, సాటిలైట్ కమ్యూనికేషన్ ఎగ్జిబిట్ ను హెచ్ .యశస్విని విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను టీ మనీష్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ఎగ్జిబిట్ ను బీ.రుత్విక్, హైడ్రోపోనిక్స్ ఎగ్జిబిట్ ను కే క్రాంతి సుదీక్ష, స్మార్ట్ అగ్రికల్చర్ ఎగ్జిబిట్ ను బి పునర్వి, గ్లోబల్ వార్మింగ్ ఎగ్జిబిట్ ను బి విశ్వకార్తిక్, వాటర్ కన్జర్వేషన్ ఎగ్జిబిట్ ను ఆర్ మోక్షిత్ కృష్ణ, గ్రీన్ ఎనర్జీ ఫ్యూషన్ టి. అభిరామ్ రెడ్డి, సోలార్ సిస్టం ఎగ్జిబిట్ ను ఎం దియ, డ్రిప్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను వీ నిహిత కుమార్, ఆర్గాన్ సిస్టం ఎగ్జిబిట్ ను బి యక్షిత్, ఎస్.కె జునైద్, నాచురల్ క్లిమిటీస్ ఎగ్జిబిట్ ను ఎన్ జస్విన్ ప్రసాద్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ డి వేదాంశ, సోలార్ పవర్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను కె సత్య వర్ధన్, ట్రాన్స్పోర్టేషన్ ఎగ్జిబిట్ ను డీకే . మూబిన్ అలీ, టైప్స్ ఆఫ్ పొల్యూషన్ ఎగ్జిబిట్ ను శ్రీకృతి , హేమాన్స్, ఫుడ్ ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ ఎగ్జిబిట్ ను వై ఆద్య, ఖమ్మం సిటీ ఎగ్జిబిట్ ను బి. నిహాల్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఎగ్జిబిట్ ను కె దక్షిణ్య, జాహ్నవి, ఎర్త్వేక్ అలారం ఎగ్జిబిటును ఎస్ శన్విక, పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను అనుష మేఘన, అర్జున్ దేవ్, స్మార్ట్ సిటీ ఎగ్జిబిట్ ను ఎం. ప్రణవ్ తదితర ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.





తొలుత స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్ ను యువ నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో అంత పెద్ద ఎత్తున సైన్స్ ఎగ్జిబిషన్లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులతో సైన్స్ ఇన్స్పైర్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ఇన్స్పైర్ ను విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తిలకించి చిన్నారులకు అభినందనలు తెలిపారు.

# మేరా యువ భారత్ కేంద్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లాల (2 జిల్లాలు)

### యువజన సంఘాల నుండి క్రీడా సామాగ్రి కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల,క్రీడల మంత్రిత్వశాఖ 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను మేర యువ భారత్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ చేయుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాల యువజన సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మేర యువ భారత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మై భారత్ వెబ్ సైట్ లో రిజిస్టర్ అయిన ఉమ్మడి జిల్లాలు అనగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని యువజన సంఘాలు మేర యువ భారత్ కేంద్రంలో అనుసందనమైన యువజన సంఘాలు ,మహిళ మండలిల నుండి దరఖాస్తు ఈ నెల 31 వ తేదీ లోగా మేర యువ భారత్ కేంద్ర లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. క్రీడా సామాగ్రికి దరఖాస్తు తో యువజన సంగం మై భారత్ వెబ్సైట్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ తో పాటుగా వారి యొక్క బైలాస్ కాపీని కూడా జత చేయాలి, అదే మాదిరిగా గత కాలంలో వారు చేసినటువంటి కార్యక్రమాల పత్రికా ప్రకటనలు, ఫోటోలు జత చేయాలి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి యువజన సంఘాలకు, మహిళ మండలిలకు క్రీడా సామగ్రి ఇవ్వనునట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు మేర యువ భారత్ కేంద్రం కార్యాలయంలో లేదా 8790601617, o91 90004 32563 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## 'నేడే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చెయ్యండి..'

### పోలియో వ్యాధిని భారతదేశం నుండి తరిమి కొట్టాలి..'

### కోరుకొండ వైద్యధికారి డా.. జ్ఞాన చంద్ర విజ్ఞప్తి




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): నేడు డిసెంబర్ 21 ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమం 0-5 సమత్సరాలు లోపు ఉన్న ప్రతీ బిడ్డకు తల్లి దండ్రులు రెండు పోలియో చుక్కలు వేయించి విజయవంతం చెయ్యాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - కోరుకొండ వైద్యధికారి డా.. జ్ఞాన చంద్ర విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణని, కోరుకొండ పి.హెచ్.సి పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు ను, ఎన్డీయే కూటమి నాయకులను, గ్రామాలలో ఉన్న అధికారులును, అనధికారులును వారి సహాయ సహకారములతో విజయవంతం చెయ్యాలని కోరారు. ప్రతీ బిడ్డకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి ని భారతదేశం నుండి తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -కోరుకొండ పరిధిలో కనుపూరు, నరసాపురం, గదరాడ, జంబూపట్నం, వెస్ట్ గోనగూడెం, కోరుకొండ, కాపవరం, మునగాల గ్రామాలు పరిధిలో 10 సచివాలయం లు ఉండగా 38,073 జనాభా ఉంది. 8034 హౌసెస్ ఉన్నాయన్నారు. అందులో 0-5 ఇయర్స్ పిల్లలు 3095 ఉన్నారు. 3 రూట్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేశారు. ఇటుక బట్టీలు, కోళ్ల పారాలు, సంచార పిల్లలు కొరకు మొబైల్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్.టి.సి. బస్టాండ్ కోరుకొండ లో 1 బూత్, పి.హెచ్.సి కోరుకొండ లో 1 బూత్, 3 రూట్స్ లో 24 బూత్ లు మొత్తం 26 బూత్ లు పరిధిలో ఏర్పాటు చేసారు. డిసెంబర్ 21 న ఆదివారం ప్రతీ గ్రామం లో సచివాలయం లో గాని, హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ సెంటర్లు, స్కూల్స్ లలో ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఆరోజు తప్పనిసరిగా తల్లిదండ్రులు బూత్ వద్దకు తీసుకొని వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని. ఏదయినా కారణాలు వల్ల పోలియో చుక్కలు ఏయించుకోకపోతే సిబ్బంది ఇంటి - ఇంటికి వెళ్లి డిసెంబర్ 22,డిసెంబర్ 23 న కచ్చితంగా వెయ్యాలని డాక్టర్ సూచించారు. ప్రతీ ఇంటికి మార్కింగ్ వెయ్యాలని ఆదేశించిన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సహకరించుకొని పి.పి.ఐ.కార్యక్రమం వంద శాతం విజయవంతం చెయ్యాలని ప్రతీ ఒక్కరిని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమం లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు అయి విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.











# శాంతిస్వరూప కరుణామూర్తి క్రీస్తు..!

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి..!



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 20బీనేటి శుభోదయ: శాంతిస్వరూప కరుణామూర్తి ఏసుక్రీస్తు అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు పట్టణంలోని వివిఎన్ గార్డెన్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు గౌతమ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేను క్రైస్తవ సోదరులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం పోస్టర్స్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, వేలాదిమంది క్రీస్తు విశ్వాసకులు నడుమ క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం సంఘ కాపరులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రపంచం లో శాంతి స్థాపనకు క్రీస్తు ఎంచుకున్న మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. క్రీస్తు ఆశీర్వాదంతోనే తాను మాచర్లలో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, మీరందరూ కలిసికట్టుగా తన గెలుపు కోసం పని చేశారని గుర్తు చేశారు. త్వరలో క్రైస్తవులందరికీ ప్రత్యేక నివేశ స్థలాలతో కాలనీలు, నూతన చర్చిల నిర్మాణానికి ప్రత్యేక స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పి, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ సంఘాల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ తోనే రాష్ట్రం సుభిక్షం

### కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్

### చాకలిదానిగుట్ట తాండ నూతన సర్పంచ్ గబ్రు చౌహాన్ గారిని, అలాగే పాలకవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని, నిర్బంధాలు,కుట్రలు, కుతంత్రాలు లేకుండా స్వేచ్ఛగా ఎవరి పని వారు చేసుకుంటూ జీవనం వెల్లదీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం నందిగామ మండలం చాకలిదానిగుట్ట తాండ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గబ్రు చౌహాన్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,వార్డ్ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం నూతన సర్పంచుకు, పాలకవర్గానికి సుదర్శన్ గౌడ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,కిషన్ నాయక్,చందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర, దక్షిణ భారత దేశానికి అనుసంధానం ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### కొత్త సంవత్సరంలో సంతోషదాకరమైన ట్రాఫిక్ ఫ్రీ నేషనల్ హైవే ప్రయాణం

### సంక్రాంతి నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి

### ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్.ఓ.బీ నిర్మాణ పనులను కలెక్టర్ తో కలిసి తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశానికి అనుసంధానం చేసే ప్రత్యేక మార్గంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.



మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను, మున్నేరు బ్రిడ్జి వంతెన పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పై మంత్రి, అధికారులకు పపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి సంక్రాంతి నాటికి పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, రాజమండ్రి వరకు ఉపయోగపడుతుందని అన్నారు. ఖమ్మం



దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు సంక్రాంతి నాటికి పూర్తియితే హైదరాబాద్ నుండి రాజమండ్రి వైజాగ్ వెళ్ళే వారు విజయవాడ వెళ్లకుండా ఖమ్మం దేవరపల్లి హైవే పై 150 కిలో మీటర్ల ప్రయాణం



ఆదా అవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నేషనల్ హైవే



లు ప్రగతి బాటలు వేస్తాయి మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలో సంక్రాంతి నాటికి ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. కొత్త సంవత్సరంలో కొత్త నేషనల్ హైవ్ పై ప్రయాణం సంతోషదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

### - భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

### భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజు పేట,జగదీశ్ కాలనీల్లో భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం





కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజుపేట,జగదీశ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వ హించారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 66 ద్విచక్ర వాహనాలను,05 ఆటోలను,ఒక ట్రాలీను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా 85 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకుని,సంభంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం,కోడిపందాలు,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు తిరుపతి,స్వప్న, సతీష్,శ్యామ్,సీఆర్పిఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# రాజానగరం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను అందజేసిన రూడా చైర్మన్, టీడీపీ ఇంచార్జ 'బొడ్డు'





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె): రాజమహేంద్రవరం 'రుడా' 'చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సిఫార్సుతో రాజానగరం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. వారిలో అంగర వెంకట రమణకి మంజూరైన రూ. 42,712 లు, ఎర్ర వెంకట్రావుకి మంజూరైన రూ.1,25,373 లు, పంచెకట్ల శ్రీనుకి మంజూరైన రూ.67,000 లు, అలాగే పెంటగట్ల యశ్వంత్ శ్రీ మణికంఠకి మంజూరైన రూ. 17,000 లు, పెంటగట్ల రామలక్ష్మి కి మంజూరైన రూ. 41,112 లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బొడ్డు వెంకటరమణ చౌదరి అందజేశారు. అలాగే మండలంలోని ఇంకా పలువురు బాధితులకు చెక్కులను ఆయన స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు మరియు అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయాన్ని అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.



# గుడివాడ అంతా నా కుటుంబమే - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### కుదరవల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన శ్రీకృష్ణ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే


### ఎమ్మెల్యే రాముకు... ఆత్మీయ స్వాగతం పలికిన గ్రామస్తులు

### ఐక్యంగా ముందుకు సాగితే ఇలాంటి మంచి పనులు ఎన్నో చేయవచ్చు



నందివాడ డిసెంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నా వద్ద ఈర్ష ద్వేషాలకు తావు లేదని, గుడివాడ అంతా నా కుటుంబంతో సమానమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఊరికి ఏం కావాలి ప్రజలకు ఏం చేయాలో అన్న అంశాలపైనే దృష్టి పెడుతూ ముందుకు సాగుతున్నానని ఆయన చెప్పారు. నందివాడ మండలం కుదరవల్లి దాతల సహకారం రూ.10 లక్షల నిధులతో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ కమ్యూనిటీ హాల్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు గ్రామ మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ అనంతరం మొదటి కార్యక్రమంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం దైవ సేవకులు, కూటమి నాయకులతో కలిసి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... 10 లక్షల నిధులతో అందరికి ఉపయోగపడేలా అత్యద్భుతంగా కమ్యూనిటీ హాల్ నిర్మించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కమ్యూనిటీ హాల్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలతో పదిమందిని కలుపుకొని ముందుకు సాగితే...మంచి పనులు చేయవచ్చనీ, కుదరవల్లి గ్రామస్తులు నిరూపించారన్నారు. మొదటి కార్యక్రమంగా కమ్యూనిటీ హాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తున్నానన్నారు. ప్రజలతో పాటుగా టిడిపి కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటున్నానని పేర్కొన్న ఎమ్మెల్యే రాము తాను ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని అందరిని సొంత వాళ్ళగానే భావిస్తానని ఉద్ఘాటించారు కూటమి శ్రేణులకే కాకుండా ప్రజలకు సహాయం చేసేందుకు తాను అనునిత్యం ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కెల్లా సత్యనారాయణ ,కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అల్లాడ చంద్రమౌళి,నాయకులు గుజ్జుల మోజేష్ నక్క శీను, రాధాకృష్ణ ,సీతయ్య,యేసు పాదం,సాయి, గంగరాజు,తోట వెంకటేశ్వరరావు, బుసన బోయిన జగన్మోహన్రావు,మీగడ ప్రేమ్ కుమార్, నేరుసు నాగరాజు, లోకేష్ ,నేరుసు కాశి, లోయ విజయ్, జనసేన నాయకులు కొలుసు రాజా, గ్రామస్తులు పాల్గొన్నారు.





# నర్రపల్లిలో పైసల మంత్రం రాజకీయ తంత్రం

### తాళ్ల ధనలక్ష్మి కృష్ణ గౌడ్ సర్పంచ్ అభ్యర్థి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి డిసెంబర్ 20: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నేర్రపల్లి గ్రామంలో పైసల మంత్రం రాజకీయ తంత్రం నేర్రపల్లి గ్రామంలో సొంత పార్టీ అని చెప్పుకున్న రాజకీయ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుత్త రాజశేఖర్ రెడ్డి వాళ్ల తండ్రి గుత్త బుచ్చిరెడ్డ మాజీ సర్పంచ్ బొడ్డు భగవంతు రెడ్డి ఒక బీసీ పేద బిడ్డ అయిన తాళ్ల ధనలక్ష్మి కృష్ణ గౌడ్ పైన కుట్రలు పండి పార్టీకి వ్యతిరేకంగా బిజెపి టిఆర్ఎస్ వారికి లక్షల రూపాయలకు అమ్ముడుపోయి మేము సొంత పార్టీ అని చెప్పి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తాళ్ల ధనలక్ష్మి కృష్ణ గౌడ్ ని నిట్ట నిలువున ముంచి వడగొట్టించారు ఇట్లాంటి దుస్థితి మరి ఏ పేద బిడ్డకు అయినా జరగవద్దని కాంగ్రెస్ పార్టీ గౌరవనీయులైన ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు తక్షణమే వారిపై చర్య తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేయగలరని మా యొక్క మనవి నర్రపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల.గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ గ్రామ అందరి అభిప్రాయం.

# ఫలితాల్లో అనేక అనుమానాలు

## రీకౌంటింగ్ చేయాల్సిందే...

ఆర్వో మాపై ఒత్తిడి చేశారు.
19 బండిల్ కు ఒకటి మిస్ అయింది.
సమగ్ర దర్యాప్తు చేయాల్సిందే.
శ్రీరామ్ గిరి కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్.

ఏన్కూరు ,నేటి శుభోదయం::: ఏన్కూరు మండల పరిధిలోని శ్రీరామ గిరి గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని వెంటనే రీకౌంటింగ్ పెట్టించాల ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండ్ల అంజమ్మ డిమాండ్ చేశారు. వినతి పత్రంలో అనేక విషయాలను ఆమె వెల్లడించారు..... కౌంటింగ్ సమయంలో మూడు వార్డు లు ఉండ గానే టీ బ్రేక్ అని బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్ చెప్పగానే ఆర్ ఓ టీ బ్రేక్ ఇవ్వడంతో మాకు సందేహం వచ్చినట్లు తెలిపారు. పంచాయతీ గుమస్తా టి ఇవ్వటం కోసం కౌంటింగ్ హాల్లో కి రెండు మూడు సార్లు రావడం జరిగిందని కొంత సమయానికి మూడు వార్డులు మిగిలి ఉండగానే 19 బండిల్ లో ఒక బండిల్ మిస్ అయిందని, ఆ సమయంలో కరెంటు తీసేయడం జరిగిందని ఆమె ఆరోపించారు. కరెంటు లేని సమయంలోనే ఒక బండిల్ మిస్ అయినట్టు ఆమె తెలిపారు. తర్వాత కౌంటింగ్ చేసేటప్పుడు కూడా రిజెక్ట్ అయిన బ్యాలెట్ పేపర్ ను చూపించమని అడిగి నప్పటికీ చూపించలేదని ఆమె వినతిపత్రం లో వివరించారు.







కౌంటింగ్ పూర్తయిన తర్వాత రీకౌంటింగ్ చేయమని అడగగా ఐదు గంటల లోపు మాత్రమే చేస్తామని , ఏడు గంటల సమయంలో చేయమని స్పష్టం చేశారని ఆమె వివరించారు .మీరు7 ఓట్ల తేడాతో ఓడిపోయారు మీరు సంతకం చేయాలని ఆర్ఓ మాపై ఒత్తిడి చేశారని తెలిపారు. గత ఎన్నికల్లో మా గ్రామంలో ఫలితాలు 4 గంటల కల్లా వెలువడేవి కానీ ఈ దఫా గ్రామపంచాయతీ ఎన్నికలు కౌంటింగ్ 7 గంటల వరకు నడవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మీరు 7 ఓట్ల తేడాతో ఓడిపోయారు కనుక సంతకం చేస్తేనే బయటికి పంపిస్తా మంటూ ఒత్తిడి చేశారని ఆమె అన్నారు. నిర్దాక్షిణ్యంగా మా చేత సంతకాలు పెట్టించారని, ఎటువంటి సీసీ కెమెరాలు లేకుండా ఎన్నికలు నిర్వహించటం విచిత్రమైన వైఖరి అని ఆమె అన్నారు. కరెంటు పోయిన సమయంలో ఏదో తేడా జరిగిందని బయట పోలీస్ సిబ్బంది కూడా మాతో అన్నట్లు ఆమె వివరించారు. పైగా మాకు కౌంటింగ్ కూడా చెప్పలేదని తీవ్రంగా విమర్శించారు. కౌంటింగ్ సమయంలో సమాచారం ఇవ్వక పోవడంతో మాకు అనేక అనుమానాలు ఉన్నాయని పైగా సర్పంచి కి పోలింగ్ సిబ్బంది బంధువు అని దీంతో కరెంటు తీసివేసి అవకతవకలు జరిపినట్లు ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి తగిన న్యాయం చేయాలని ఆమె కోరారు. తక్షణమే పోలింగ్ సిబ్బందిపై చర్యలు చేపట్టాలని, ఎన్నికల ఫలితాల్లో అనేక అవకతవకల పై రీకౌంటింగ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే.




గుడివాడ డిసెంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. సామాజిక



బాధ్యతగా డిసెంబర్ 21 పోలియో డేను అందరం కలిసి విజయవంతం చేద్దాం అన్నారు. 21వ తేదీ ఆదివారం పోలియో డే సందర్భంగా గుడివాడ పట్టణంలో నిర్వహించిన పోలియో వ్యాక్సినేషన్ అవగాహన ర్యాలీను ఎమ్మెల్యే రాము శనివారం ఏజికే స్కూల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్, నెహ్రూ చౌక్ మీదుగా న్యూ మున్సిపల్ కార్యాలయ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. పోలియోపై విజయం సాధిద్దామంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా తల్లిదండ్రులు ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో వ్యాక్సినేషన్ వేయించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణంలో 60బూత్ యాక్సిలేషన్ బూతులు ఏర్పాటు చేశామని నియోజకవర్గ వ్యాప్తంగ వ్యాక్సినేషన్ విజయవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. పోలియోపై నిరంతర విజయం పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పోలియో డే కార్యక్రమాలను మనందరం కలిసి విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అధికారులతో పాటుగా, కూటమి శ్రేణులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారులందరికీ పోలియో వ్యాక్సినేషన్ అందేలా కృషి చేయాలన్నారు. ర్యాలీలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం,కమిషనర్ ఎస్. మనోహర్, తాసిల్దార్ కుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడడ నాగరాజు, బొంబాయి శీను, ప్రభుత్వ వైద్యులు శ్వేత, సురేష్, టిడిపి నాయకులు గోకవరపు సునీల్,కంచర్ల సుధాకర్,నాగరాజు ఇమ్మానుయేలు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులు - భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) లక్ష్యం

ప్రెస్ క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -హెచ్ -2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్





మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు.వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చితి పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు,భరోసాఇస్తూ,ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకట రావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ -2843) కు సంఘీభావం ప్రకటించారు.

# యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడకుండా చర్యలు
మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువుల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: యాప్ ద్వారా యూరియా కొనుగోలు, విక్రయం సులభతరం అవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువులు డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




సబ్సిడీతో అందిస్తున్న యూరియా రైతులకు పారదర్శకంగా చేరాలని భావించిన ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని




అన్నారు. యూరియా బుకింగ్ యాప్ నందు రైతులు పట్టాదారు పాస్ పుస్తకంతో లింక్ చేసుకున్న ఫోన్ నెంబర్ తో లాగిన్ కావాలని



అన్నారు. పాస్ పుస్తకంతో ఫోన్ నెంబర్ లాగిన్ కాని పక్షంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించ డం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఎకరంలోపు విస్తీర్ణం ఉన్న రైతులకు ఒక దఫాలో, ఒక ఎకరం నుంచి 5 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు రెండు దఫాలలో, 5 నుంచి 20 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు నాలుగు దఫాలలో అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగు తుందని, ప్రతి దఫా సరఫరాకు మధ్య 15 రోజుల గ్యాప్ ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చుని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా యూరియా విక్రయాలు జరుగుతాయని, ఎరువుల డీలర్ లు తమ వద్ద అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను తమ లాగిన్ ఐడిలో నమోదు చేయాలని, ఎరువుల డీలర్లు రెగ్యులర్ గా ఎప్పటి కప్పుడు స్టాక్ వివరాలను అప్ డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా పెండింగ్ ఉంది అనడంలో అదనపు కలెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. మన రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ఎటువంటి సమస్య లేదని, ఇతర ప్రాంతాల నుంచి ఎట్టి పరిస్థితులలో ధాన్యం అనుమతించవద్దని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మరొక సారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఎక్కడ కూడా ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, డీసీఓ గంగాధర్, ఎరువుల డీలర్లు, రైతులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తాం

సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి,బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్

కొత్తూరు సీఐ నరసయ్యను సన్మానించిన సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి, బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్

నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన కొత్తూర్ సీఐ నరసయ్య






షాద్నగర్ నియోజకవర్గము నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 20 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మల్లాపూర్,మక్తగూడ, మల్లాపూర్ తండాల గ్రామాల సర్పంచులు నూతనంగా ఎన్నుకోబడిన మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి మక్తగూడ సర్పంచ్ ,బోకుల శ్రీరాములు , మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కొత్తూరు సి ఐ ని నర్సయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తామని నూతన సర్పంచులు సీ ఐ నర్సయ్యకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచ్లు ఎలుగని రాములు గౌడ్, శంకర్ నాయక్ పెద్దగూడ తండా చందర్ నాయక్ గోపాల్ నాయక్,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో
వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు
టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్లుజేఎఫ్) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

### త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జి ఓ) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

### ఇళ్ల స్థలాలపై స్పష్టత


జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

### సమిష్టిగా ముందుకు సాగాలి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

కొత్తూరు మండల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 20 : కొత్తూరు మున్సిపాలిటీలో పలు చోట్ల ఆదివారం విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని కొత్తూరు,కొత్తూరు తాండ, తిమ్మాపూర్,తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ లో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు పనుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు.విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ కోరారు.

# పోల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధి కారి డా. తిరన్ గోకవరం నందు 21.12.25 ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేయాలని డాక్టర్ తిరన్ కోరారు. మండలం లోని అధికారులను, ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులను స్వచ్ఛంద సంస్థలు ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో పల్స్ పోలియో కార్యక్రమం నకు అన్ని ఏర్పాట్లు జరిగాయని మొత్తం మండలంలో 40బూత్ లు,3ట్రాన్సిట్ పాయింట్స్ రెండు మొబైల్ వాహనాలు మొత్తం 6,392 మంది 0నుండి 5సంవత్సరాల వయసుగల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని, హై రిస్క్ ఏరియాలు అయిన ఇటుకబట్టీలు, కోళ్ల ఫారాలు, సంచారజాతులవారికి వేస్తారని తెలిపారు. అలాగే కొత్తపల్లి పి. హెచ్ సి. లో డా. తిరన్, డా. నిఖిత స్టాఫ్ కు ఈ కార్యక్రమంపై మీటింగ్ పెట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐ.సి.డి.ఎస్.సిబ్బంది, ఇతర వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు.

## చరిత్ర అత్యున్నత స్థాయిలో పరిశోధనకు పురిగొల్పితే ప్రపంచం నివ్వేరపోయే వాస్తవాలు వెలుగుచుస్తాయి

### రిటైర్డ్ ఐ. ఎ. ఎస్ అధికారి, తమిళ చరిత్ర సంఘ అధ్యక్షుడు బాలకృష్ణ మురుగన్



వెల్లూరు, డిసెంబర్ 20 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): చరిత్రను అత్యున్నత స్థాయిలో పరిశోధనకు పురిగొల్పితే ప్రపంచం నివ్వేరపోయే వాస్తవాలు వెలుగుచుస్తాయని రిటైర్డ్ ఐ. ఎ. ఎస్. అధికారి, తమిళ చరిత్ర సంఘ అధ్యక్షుడు బాలకృష్ణ మురుగన్ అన్నారు. శనివారం వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 44వ దక్షిణ భారత చరిత్ర మూడు రోజులపాటు జరిగే సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో 200 సంవత్సరాల క్రితం అలెగ్జాండర్ కన్నింగ్ హెూమ్ అనే బ్రిటిష్ చరిత్రకారుడు భారతదేశ చరిత్రను ఇంకా ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత భారతీయ చరిత్రకారులకు ఉందని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం ఎంతగానో చరిత్ర పరిశోదకులను ప్రోత్సహిస్తుందాన్నారు. ఇటీవల చరిత్ర అంశాలకోసం ముఖ్యమంత్రి




స్టాలిన్ 10 కోట్లు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.సౌత్ ఇండియా హిస్టరీ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన ప్రొఫెసర్, తెలంగాణా టూరిజం, ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ కె. అర్జునరావు ట్రైబల్ ఆర్కియాలాజీ ఇన్ సౌత్ ఇండియా గురించి, మారిటైన్ చరిత్ర పరిశోధకులు జయశీల స్టీఫెన్లు ప్రసంగించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు, పరిశోదకురాలు డాక్టర్ పామర్తి లీలావతి భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో మరుగున పడిన స్త్రీ ళా సేవలు అనే అంశం పై ప్రసంగించారు.సమావేశంలో ఉపాధ్యక్షుడు చరిత్ర పరిశోధకులు ప్రొఫెసర్ ఎం. సి. రాజా, అన్నామలై యూనివర్సిటీ చిదంబరం, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పనసా రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, నల్గొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం డాక్టర్ చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ కస్తూరిబా డిగ్రీ కాలేజ్ పాండిచ్చేరి, డాక్టర్ సుభాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మౌలానా యూనివర్సిటీ హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ ) ప్రతినిధి డిసెంబర్ 20: పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, సాగర్ రోడ్ తన మొదటి వార్షికోత్సవాన్ని – తేజస్ 2025ను అత్యంత వైభవోపేతంగా, గంభీరతతో నిర్వహించి, తన






విద్యా ప్రయాణంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని లిఖించింది. ఈ కార్యక్రమానికి ఎంచుకున్న "ఒక భూమి్న ఒక భారతం్న ఒక భవిష్యత్" అనే అంశం, జాతీయ ఐక్యత, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక విలువలు భవిష్యత్ తరాలపై ఉన్న సమిష్టి బాధ్యతను ప్రతిబింబించింది. ఈ వేడుకకు ప్రముఖ అతిథులుగా శ్రీ ఎం.ఎం. పల్లం రాజు , మాజీ కేంద్ర మంత్రిబీ శ్రీమతి బైరెడ్డి శబరి, నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ గౌరవ సభ్యులుబీ శ్రీ మల్క కోమరయ్య , ఎమ్మెల్సీ, పల్లవి గ్రూప్ చైర్మన్‌బీ శ్రీ మధుకర్ స్వామి , ఐపీఎస్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ ప్రిన్సిపాల్‌బీ శ్రీ అంకిత్ కొయ్య, యువ నటుడుబీ మరియు శ్రీమతి నిహారిక రెడ్డి, డైరెక్టర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ హాజరై కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు. వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, విద్యావేత్తల సాన్నిధ్యం ఈ వేడుకకు మరింత అకడమిక్ ఘనతను అందించింది. దీప ప్రజ్వలనంతో ప్రారంభమైన కార్యక్రమంలో వార్షిక నివేదిక సమర్పణ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, గీతాలు, నాటికలు మరియు సమూహ గానాలు అంశానికి అనుగుణంగా ప్రకృతి సంరక్షణ, జాతీయ సమగ్రత, బాధ్యతాయుత పౌరసత్వాన్ని హృద్యంగా ఆవిష్కరించాయి. తేజస్ 2025 పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క విలువల ఆధారిత విద్య, సమగ్ర అభివృద్ధి మరియు భవిష్యత్ నాయకుల నిర్మాణానికి నిదర్శనంగా నిలిచింది.

## పిఎస్ఎస్ఎం ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కొరకు 11రోజుల ధ్యాన మహాయాగం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 20 నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా కద్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామంలో గల మహేశ్వర మహా పిరమిడ్ లో ఈనెల 21నుండి 31వరకు11 రోజులపాటు పిఎస్ఎస్ఎం ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కొరకు ధ్యాన మహాయాగం నిర్వహిస్తున్నట్లు పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అద్వకేట్ సాయి కృష్ణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిరోజు 6గంటల ధ్యానం,యోగులు,స్వాములు,ఋషుల యొక్క ఆధ్యాత్మిక సందేశాలు,సీనియర్ పిరమిడ్ మాస్టర్ల అనుభవాలు,ధ్యాన,జ్ఞాన కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అత్యద్భుతంగా నిర్వహించడం జరుగుతుందని సాయి కృష్ణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి వచ్చే సమస్త ప్రజల సౌకర్యార్థం ఉచిత వసతి,ఉచిత అల్పాహారం,భోజనం,వసతి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.11 రోజులపాటు జరిగే ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి ఆత్మీయ విశిష్ట అతిథిగా నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ కేదార నంద స్వాముల వారు హాజరవుతారని,నిజామాబాద్ జిల్లా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,లోక కళ్యాణార్థం,సమాజ హితం కోసం జరుగుతున్న ఈ పత్రీజీ ధ్యానమహా యాగాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సమస్త ప్రజానీకాన్ని ఆహ్వానిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పిఎస్ఎస్ఎమ్ ప్రధాన సలహాదారులు బొడ్డు దయానంద్,జిల్లా కమిటీ సభ్యులు మల్లారం సాయినాథ్,సబ్బాని సుదర్శన్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.**

## టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం,ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్,వైద్య విధాన పరిషత్,డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ యూనియన్ కోశాధికారి





వల్లపు వెంకన్న ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో కేడర్లు, మహిళా ఉద్యోగులు ఉన్న అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన వైద్య ఆరోగ్యశాఖలో సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి టిఎన్జిఓస్ యూనియన్ ద్వారా కృషి చేస్తామని తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెడికల్ డిపార్ట్మెంట్ కి చెందిన వారు ఉండటం డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉండే జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్ర శేఖర్, రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, మహిళా విభాగం కన్వీనర్ బి వి సుబ్బమ్మ టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,వివిధ యూనిట్స్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద పుల్లయ్య, జాబిశెట్టి శ్రీనివాసరావు,గుర్రం శ్రీనివాసరావు అనంత రాములు, నెల్లూరి రవి, ముఖీడ్ టీఎన్జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.







ఎన్నికైన అభ్యర్థుల పేర్లు
అధ్యక్షులు గా సి హెచ్ సైదులు,
కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు.
కార్యదర్శిగా
ఎన్. లావణ్య,
ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు.
అసోసియేట్ అధ్యక్షులు
వై. విజయశ్రీ,
ఉపాధ్యక్షుడు- వన్
జి. లక్ష్మీనర్సయ్య
ఉపాధ్యక్షుడు-టూ
బి. వీరన్న.
ఉపాధ్యక్షురాలు (మహిళ)
ఎన్. ఉమ,
సంయుక్త కార్యదర్శి- వన్ జి. కృష్ణ,
సంయుక్త కార్యదర్శి- టూ
టి. సాయికృష్ణ,
సంయుక్త కార్యదర్శి (మహిళ)
డి. పద్మ,
కార్యాలయ కార్యదర్శి
ఎ. సుజాత,
క్రీడా కార్యదర్శిగా ఎం. పద్మ ,
కోశాధికారి గా
పిరంగి శ్రీను,
ప్రచార కార్యదర్శి గా బి. మంగీలాల్,
ఆర్గనైజింగ్ కార్యదర్శి కే
నాగేశ్వరావు,
ఈ.సి సభ్యుడు- వన్ ఎం శివ,
ఈ.సి సభ్యుడు- టూ డి. దుర్గా ప్రసాద్,
ఈ.సి సభ్యురాలుగా మూడు బి. జయశ్రీ,
ఈ.సి సభ్యురాలు (మహిళ), ఎస్ శ్యామల
ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## జనసేన పార్టీ నా సేన..కోసం నా వంతు కో. ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మిని కలిసి సంఘీభావం తెలిపిన టిడిపి జిల్లా అధ్యక్షులు, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కూటమి నాయకులు..

### నన్నయ్య వి.సి. చేసే అకృత్యాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసే విషయమై చర్చించిన 'రుడా' చైర్మన్ 'బొడ్డు'.., కూటమి సీనియర్ నేతలు..!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ నా సేన నా వంతు కో. ఆర్డినేటర్..ఎమ్మెల్యే బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మిని టిడిపి జిల్లా అధ్యక్షులు, రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సోదర భావంతో ఆత్మీయంగా కలిశారు. శుక్రవారం నన్నయ యూనివర్సిటీలో వి.సి. చేసిన అకృత్యాలు, దౌర్జన్యాలపై చర్చించారు. అక్కడ జరిగిన సంఘటనపై వెంకటలక్ష్మి స్వగృహంలో సోదరభావంతో మర్యాద పూర్వకంగా వెంకటరమణ చౌదరి సమావేశమయ్యారు. యూనివర్సిటీలో జరిగిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని, నన్నయ్య వి.సి. చేసే దౌర్జన్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అత్యవసర సమావేశంలో 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పిటిసి తనకాల నాగేశ్వర రావు, బూరుగుపూడి టిడిపి సొసైటీ ప్రెసిడెంట్ కంటే కేశవరావు, రాజానగరం జనసేన సీనియర్ నాయకులు డా. అడపా శ్రీనివాస్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ఉన్న నన్నయ్య యూనివర్సిటీ వీసీ వైసిపి పార్టీకి, నాయకులకు కొమ్ము కాస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యే వర్గాన్ని చులకన చేసి, దౌర్జన్యం చేయడం దారుణమైన చర్యగా ఈ సమావేశంలో కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనలపైన, యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చర్చించినట్లు తెలిసింది.



## మెరుగైన భవిష్యత్తు మంచి చదువు సరైన ప్రణాళికతో మాత్రమే సాధ్యం




బోనకల్, నేటి శుభోదయ :: బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంచి చదువు, సరైన ప్రణాళికతో మాత్రమే విద్యార్థి జీవితంలో గొప్ప భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం కలుగుతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కే ఉమాశంకర్ అన్నారు. బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రై సంస్థ ఆధ్వర్యంలో వారి యొక్క కెరీర్ గురించి కౌన్సిలింగ్ శేషన్న నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఉమాశంకర్ ముఖ్య అతిథులుగా వచ్చి వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైన దశ అని ఈ దశలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి మాత్రమే వారి యొక్క భవిష్యత్తు నిర్మితమై ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ గ్రూపు విద్యార్థులు జీవితంలో రాణించటానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని వీటిలో ప్రముఖంగా ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో అవకాశం ఉంటుందని, బైపిసి విద్యార్థులకు మెడికల్ ఫీల్డ్ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని అదే విధంగా కామర్స్ విద్యార్థులకు అకౌంటెన్సీ రంగంలో ఆర్ట్స్ విద్యార్థు లకు వివిధ ప్రభుత్వ శాఖలలో కొలువు సాధించే విధంగా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అయితే ఈ అవకాశాల్లోంది పుచ్చుకోవాలంటే విద్యార్థులు వారికి ఉన్న టైమ్ ని సరైన దిశలో సరైన విధంగా ఉపయోగించుకొని ఒక ప్రాణాలకు ప్రకారం చదువుకుని ఆయా పరిస్థితులకు అనుగుణంగా సరైన కోర్సుని ఎంపిక చేసుకున్నట్లయితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతు విద్యార్థులు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్ ను సరైన పంచి దిశలో ఉపయోగించుకున్నట్లయితే పిల్లలకు ఒక గైడ్ లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు , అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, లైబ్రరీ యన్ మోహన్, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు క్రై సంస్థ బాధ్యులు కె విజయ్ కుమార్, సురేష్, కార్తీక్, కరుణ, అరుణ నరసమ్మ, గురవమ్మ, రాణి లాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ అకౌంటెంట్ గా ఎంపికైన గడ్డమీది లెనిన్ కుమార్

### 3 ప్రభుత్వ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన గడ్డిమీది లేనిన్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యారు. గడ్డిమీది లెనిన్ కుమార్ ప్రస్తుతం గ్రూప్ 4 అధికారి జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కారేపల్లిలో ఫారెస్ట్ బీట్ అధికారిగా విధులు నిర్వహించారు. ఫారెస్ట్ బీట్ అధికారిగా గ్రూప్ 4 జూనియర్ అకౌంటెంట్ గా పరీక్షల్లో ఎంపికైన లెనిన్ కుమార్ నేడు గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక కావడం జరిగింది.

## ప్రతిభ కలిగిన కాపు పేద విద్యార్థుల చదువుల కోసం కంబాల లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



నేటిశుభోదయ–గోకవరం.: ఆంధ్రప్రదేశ్ కట్వా తూర్పుగోదావరి జిల్లా శాఖ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ, ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిడదవోలు గ్రామం కాపు కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కలిగిన పేద కాపు విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమానికి, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ చేబ్రోలు వెంకటచలం, పలువురు ఉపాధ్యాయులు కలిసి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి తమ అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కాపు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహాయం చేయాలని కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు సహాయంగా లక్ష రూపాయలు చెక్ ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 22న వరదలు, పరిశ్రమ ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహణ

### : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల తరలింపు

### ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను గ్రౌండ్ ఫ్లోర్ నుంచి టాప్ ఫ్లోర్ తరలింపు

వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 22న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఖమ్మం జిల్లాలో వరదలు, పరిశ్రమ ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన కార్యాచరణపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను ఖమ్మం నయాబజార్ లోని జడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం, ఖమ్మం జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్ల ను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ డ్రిల్ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. బొక్కల గడ్డ గ్రామ ప్రజలు తరలింపుకు ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ఆస్పత్రి రోగుల తరలింపుకు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి మాక్ డ్రిల్ పర్యవేక్షణ చేస్తారని అన్నారు. ప్రతిచోట 50 మంది ఆపద మిత్ర వాలంటీర్లు, 20 మంది ఎన్.సి.సి. కేడెట్స్ పాల్గొంటారని తెలిపారు. మార్క్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముళ్ళ కిరీటం

ఎట్టకేలకు ఎన్నికల తంతు ముగిసిపోయింది
ఇక ముందున్నది ముసళ్ళ పండుగే...
ఎంత కష్టపడ్డావో...
ప్రజల మనస్సులు ఎలా గెలుచుకున్నావో గానీ...
ఐదేళ్ళ పదవీ కాలం మాత్రం దినదిన గండమే...
పారదర్శకమైన పాలన అందించడమంటే...
నల్లేరు మీద నడకనుకుంటున్నావేమో...
అది రాకాసి ముళ్ళబాట...
ఒక్కొక్క ముల్లును ఏరిపారేసినట్టు...
ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూబోతే...
నీదారి రహదారే... నీకు ఎదురే ఉండదు
అదిగో... చూడు...నువ్వు కలలు గన్న సింహాసనం...
ఎంత తళతళ మెరుస్తుందో...
శోభనం రాత్రి కొత్త పెళ్ళికూతురు
పాల గ్లాసు పట్టుకొని భర్త కోసం ఎదురు చూస్తున్నట్టు....
ఎంతో సుందరంగా ముస్తాబై
నీ వైపే ఓరకంట జూస్తుంది
ఎప్పుడొచ్చి ఆసీనుడవవుతావోనని...
ప్రజలు మెచ్చి...ఓట్లేసి గెలిపించి
పట్టం గట్టింద్రు నీకు...
ఎన్ని ఆటంకాలెదురైనా వెనకడుగు వేయొద్దు
ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు
వాళ్ళ కష్టాలూ... బాధలు నీవేయనుకో...
నిత్యం వారికి తోడూ నీడై ఉంటే..
సమస్యలు వాటంతటవే తొలగిపోతయ్
సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశాక...
అధికార పగ్గాలు నీచేతికొచ్చాక...
అహాన్ని దరిచేరనీయకు
అది పామై కాటేస్తుంది...
చెప్పుడు మాటలు అసలే వినకు...
జర జాగ్రత్త...
సింహాసనంపై ఎప్పుడు కూర్చుంటవో...
సమస్యల తుట్టెలతో పొదివిన ముళ్ళ కిరీటం
నీ శిరస్సుపై వాలిపోతుంది
అదెంత భారమైనా...
తలెత్తుకొని మోస్తూ ముందుకు సాగు...
శుభాకాంక్షలు

**పెరుమాళ్ళపల్లి రమేష్ బాబు**
**ఆరెంపుల, ఖమ్మం జిల్లా**
**9391727750**



## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేసియున్నట్లు, ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 22న అనగా రేపటి సోమవారం నుండి ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజలు తమ అర్జీలను సమర్పించి, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

### పోలియో వ్యాధిని ప్రాలదోలండి.

### చింతూరులో వైద్యారోగ్య శాఖ ర్యాలీ.



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ చింతూరు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ జెండా ఊపి ప్రారంభించారు. డిసెంబర్ 21న పల్స్ పోలియో



కార్యక్రమం ఉండటంతో అపుడే పుట్టిన శిశువుల నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించినట్టు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, తులసిపాక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. చింతూరు మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలను కలిగి ఉండడంతో సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాలు, కొండలపై ఉన్న చిన్నారులకు సైతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టి నూటికి నూరు శాతం విజయవంతం చేస్తామని అధికారులు తెలిపారు. నాలుగు మండలాల్లో మొత్తం 10,500 మంది చిన్నారులను గుర్తించామని వీరే కాక ప్రయాణాలు,బస్సుల్లో టూరిస్టులు, కారు ల్లో ప్రయాణం సాగించే వారి చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం రాజకీయ పక్షలతో పాటు వివిధ శాఖల అధికారులు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో చింతూరు ఎస్సై రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి జహంగీర్ , వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం తరపున గెలుపొందిన గాదరి మస్తాన్ కు రాష్ట్ర నాయకులు సన్మానం






తిరుమలాయపాలెం డిసెంబర్ 20 (నేటి శుభోదయ) : తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి గాదరి మస్తాన్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాడు. తెలుగుదేశం పార్టీ తరఫున గెలుపొందిన ప్రజా ప్రతినిధులను అభినందించాలనే ఉద్దేశంతో ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో జల్లేపల్లి గ్రామంలో ఏడో వార్డు నెంబర్ గా గెలిచిన గాదరి మస్తాను శాలువాగప్పి ఘనంగా సన్మానించినారు. ఇలాంటి పదవులు మరెన్నో సాధించాలని నాయకులు దీవించి అభినందించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు, జల్లేపల్లి తెలుగుదేశం గ్రామ అధ్యక్షుడు మద్దెల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచులు వల్లభనేని మోహన్ రావు, యిర్రి రామస్వామి, గ్రామ తెలుగుదేశం నాయకులు దడదల రమేష్, మాజీ తెలుగుదేశం పార్టీ వార్డ్ మెంబర్ గాదరి వెంకన్న, పోట్ల నాగేశ్వరరావు, నాగండ్ల ప్రసాద్, జలంగి నాగేశ్వరరావు, కారు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో అక్రిడిటేషన్లు

విధి విధానాలు ఖరారు చేస్తున్నాం
ఈ సంవత్సరం అక్రిడిటేషన్ల ప్రక్రియ
కొత్త సంవత్సరం ఇంటి జాగలపై తీపి కబురు
టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

జర్నలిస్టులకు మాది అనుకూల ప్రభుత్వం : ఎమ్మెల్యే మట్టా రాగమయి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక, అధ్యక్ష, కార్యదర్శులుగా ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా సాగర్ దువ్వ





ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ మరో పదిరోజుల్లో ప్రారంభిస్తామని రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం చివరికి అక్రిడిటేషన్ల ప్రక్రియ, వచ్చే ఏడాది జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపుపై తీపి కబురు చెబుతామని స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్లో శనివారం నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా మహాసభలను ఉద్దేశించి ఆయన ఫోన్ లో మాట్లాడారు. మహాసభలకు హాజరయ్యేందుకు బయలుదేరిన మంత్రికి సీఎం కార్యాలయం నుంచి ఆకస్మిక పిలుపు రావడంతో హైదరాబాద్ వెళ్లారు. అనివార్య కారణాలవల్ల రాలేక పోతున్నందుకు మన్నించాలని జర్నలిస్టులను కోరిన మంత్రి తన సందేశాన్ని ఫోన్ ద్వారా వినిపించారు. అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, వచ్చే పదిరోజుల్లో దీనికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల



చేస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ప్రక్రియ నిలిచి పోయిందన్నారు. అందువల్ల ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొత్త సంవత్సరం ఆరంభంలో ఇండ్ల స్థలాల విషయమై తీపి కబురు అందిస్తామని చెప్పారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించు కోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

### జర్నలిస్టులకు అనుకూలంగా ఉంటాం : సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అనుకూలంగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తన నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు.

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : తుంబూరు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి




చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి కృషితో జర్నలిస్టులకు మంచిరోజులు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజానికి జర్నలిస్టులు చేసే సేవ మహోన్నతమైనదని, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూరపాటి ప్రదీప్ అన్నారు. పత్రికలు, చానళ్లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని డాక్టర్ యలమంచలి రవీంద్రనాథ్ సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు సమస్యల వెలికితీయడంలో ముందున్నారని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు.

### భారీ బైక్ ర్యాలీ

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం లోగోతో కూడిన జెండాలను చేతబట్టి, దప్పులదరువులో అమరవీరుల స్థూపం వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్, వైరా రోడ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఇల్లెందు రోడ్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ మీదుగా ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా మార్గమధ్యలో అంబేద్కర్, శ్రీశ్రీ విగ్రహాలకు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఈ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి ఈ చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ రాజశేఖర్, బుడిగె రఘు యూనియన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఖదీర్, శ్రీనివాస రెడ్డి

ఈ మహాసభల్లో భాగంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా సయ్యద్ ఖదీర్, కార్యదర్శిగా కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా తేనె వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా సాగర్ దువ్వ, సహాయ కార్యదర్శులుగా జక్కంపుడి కృష్ణ, కూరాకుల గోపి, నాగుల్ మీరా, ఈసీ మెంబర్లుగా కొత్త యాకేష్, నూకల రామచంద్రమూర్తి, అయ్యప్ప,అంజయ్య,జీ వెంకటేశ్వర్లు, ఎస్కే జానీపాషా, మేడా సంపత్, చల్లా నర్సింహారెడ్డి, కే సుధాకర్, సయ్యద్ అంజాద్, మోహన్ రావు, బీ వెంకటేశ్వర్లు, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, మేకల రమేశ్, కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు. స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా బాలకృష్ణ, నాగేందర్ రెడ్డి, మధుశ్రీ ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులుగా ఆవుల శ్రీనివాస్, రవికిరణ్ కెమెరామెన్ విభాగం అధ్యక్షునిగా ఫయాజ్, కార్యదర్శిగా గణేష్ ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులుగా తురుగ రామ చంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా వీసారపు



అంజయ్య, భారతి, జాయింట్ సెక్రటరీ గా రామకృష్ణ నాయక్, ఈసీ మెంబర్లుగా శివారెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా పల్లా కొండల్ రావు, కందికొండ శ్రీనివాస్, బోయినపల్లి అంజయ్య, ఎన్నికయ్యారు.

## గ్రామాలు అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి చెందుతుంది

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

### కాశిం బౌలి గ్రామపంచాయతీ సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డికి ఘనంగా సన్మానం...



చేవెళ్ల నేటి శుభోదయ డిసెంబర్ 20: గ్రామాలు అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి చెందుతుందని అన్ని గ్రామంలో అభివృద్ధి పైన మొదటి ప్రాధాన్యత ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు మొయినాబాద్ మండలం పరిధిలోని కాశీంబౌలి గ్రామ సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికలతో విజయం సాధించడంతో నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా ప్రజాప్రతినిధులు సర్పంచ్ లు కృషి చేయాలని పిలుపునిచ్చారు గ్రామంలో సర్పంచ్ లు కీలక పాత్ర పోషిస్తారని వివరించారు రాజకీయాలకతీతంగా సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఆనంద్ అకాల మృతి పార్టీకి తీరని లోటు..

### అంత్యక్రియాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 20 నేటి శుభోదయ: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ఏడవ డివిజన్ శక్తి కేంద్ర ఇంచార్జ్ బీజేపీ సీనియర్ నాయకుడు బట్టిగిరి ఆనంద్ (45)శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు.ఆయన మరణించిన వార్త వినగానే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హుటాహుటిన తన ఇంటికి వెళ్లి మధ్యాహ్నం వరకు అక్కడే ఉండి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ బట్టిగిరి ఆనంద్ తనకు అత్యంత సన్నిహితుల్లో ఒకరని ఆయన చెప్పుకొచ్చారు.ఎప్పుడు హిందూ ధర్మం కోసం బిజెపి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తూ బిజెపి పార్టీకి ఒక సైనికుడిలా ఆయన పనిచేశారని ఆయన మరణించారని వార్త నమ్మలేకపోతున్నాను అని ఆయన పార్టీని తన కుటుంబ సభ్యులను అకస్మాత్తుగా వదిలి మరణించినప్పటికీ ఆయన జ్ఞాపకాలు అయిన పార్టీ కోసం చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోనని ఆయన అన్నారు.ఆనంద్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఏ చిన్న కష్టం వచ్చినా



ఆదుకుంటానని ఎమ్మెల్యే ఆనంద్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఆనంద్ పవిత్ర ఆత్మ శాంతించాలని మనసారా కోరుకుంటున్నానని ఆయన వెల్లడించారు మరోవైపు సీనియర్ నేతైన ఆయన మృతి పట్ల బిజెపి శ్రేణుల్లో ఆయన కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పట్టణ ప్రాంతంలోని 7వ డివిజన్ శక్తి కేంద్రం ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.బీజేపీ నాయకుడి ఆకస్మిక మృతితో పార్టీలో విషాదఛాయలు నెలకొన్నాయి.అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణతో పాటు ఆనంద్ పార్థివ దేహానికి బిజెపి పార్టీ సీనియర్ నేతలు,పుష్పగుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు.ఇదిలా ఉండగా సాయంత్రం జరిగిన ఆనంద్ అంత్యక్రియాల్లో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.అంతేకాకుండా తన అనుచరుడు కావడంతో ఎమ్మెల్యే ఆనంద్ పాడే మోసి అభిమానాన్ని చాటుకున్నారు.

## చెత్త సమస్యకు స్వంత నిధులతో పరిష్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 20 నేటి శుభోదయ: నందిపేట్ గ్రామ పంచాయతీ మూడవ వార్డు మెంబర్గా ఇటీవల ఎన్నికైన అర్సియా ఇమ్రాన్ ఖాన్ ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచారు.బర్కత్పూర్ ప్రాంతంలో చెత్తను పోయడానికి సరైన డంపింగ్ ప్రదేశం లేక ప్రజలు రోడ్లపై చెత్త వేయాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను గమనించిన అర్సియా ఇమ్రాన్ ఖాన్ స్వంత నిధులతో మూడవ వార్డు బర్కత్పూర్ కార్నర్లో సిమెంట్ ఇటుకలతో మినీ డంపింగ్ యార్డ్ను నిర్మించారు.దీనివల్ల రోడ్లపై చెత్త కుప్పలు తగ్గే అవకాశం ఏర్పడటంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడనుంది.ప్రజా ప్రతినిధిగా బాధ్యతాయుతంగా స్పందించిన ఆమె చర్యను కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## అధిక పని ఒత్తిడి నుండి వెసులుబాటు కల్పించాలని గ్రామ రెవెన్యూ అధికారులు వినతి



నేటిశుభోదయ-గోకవరం. : ఇతర రెవెన్యూ విధులు కారణంగా ఖాళీ లేకుండా విధులు నిర్వహించడం వలన అధిక పని ఒత్తిడికి గురవుతున్న గ్రామ రెవెన్యూ అధికారులకి వెసులుబాటు కల్పించాలని స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ గోకవరం మండలం గ్రామ రెవెన్యూ అధికారుల అందరూ గ్రామస్థాయిలో మాకున్న విధులు జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసెస్, వాటర్ టాక్స్, సుమోటో కాస్ట్ ధ్రువపత్రాలు, హౌసింగ్ దరఖాస్తులు, మోటివేషన్ కస్టోడియన్ విధులు, ఎలక్షన్, బిఎల్ఓ డ్యూటీలు, ఇతర రెవెన్యూ విధులు కారణంగా కాళి లేకుండా విధులు నిర్వహించడం వలన పని ఒత్తిడి గురవుతున్నామని తెలిపారు. అలాగే జి ఎస్ డబ్ల్యు ఎస్ వారు నిర్వహించబోయే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేల యందు మినహాయింపులు బయోమెట్రిక్ అటెండెన్స్ ఆధార్ ఆప్షన్లో వేసుకోవడానికి వెసులుబాటు కల్పించాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, హెల్మెట్ వాడకం పై పోలీసులు అవగాహన



యాడికి డిసెంబర్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి సబ్ డివిజనల్ అధికారి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి మరియు యాడికి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఇతర సిబ్బంది అందరూ కలసి రోడ్డు భద్రతపై వాహనదారులు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. మండలంలోని యాడికి పోలీస్ స్టేషన్ నుండి కోన రోడ్డు వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో ఏఎస్పీ ఇతర అధికారులు ముఖ్యంగా టీవీఎస్ మోపెడ్లు, మరియు ఇతర చిన్నచిన్న ద్విచక్ర వాహనాలను నడపడం జరిగింది. ఈ



సందర్భంగా గ్రామస్తులు మరియు యువకులు చాలామంది పాల్గొనడం జరిగింది. ర్యాలీ అనంతరం ఏ ఎస్పీ



ఆధ్వర్యంలో ప్రజలకు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్స్ ను ధరించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం గురించి వివరించడం జరిగింది. యాడికి పోలీసు సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## టి.డి.పి.నాయకులు కార్యకర్తలు నడుమ విశ్వనాథ్ జన్మదిన వేడుకలు



యాడికి డిసెంబర్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రం లోని పాత విజన్ స్కూల్ ప్రాంగణం నందు జె.సి.కుటుంబ అభిమాని, జె.సి.అస్మిత్ రెడ్డి అనుచరుడు విశ్వనాధ్ జన్మదిన వేడుకలు టి.డి.పి. నాయకులు,కార్యకర్తలు, విశ్వనాథ్



అభిమానుల నడుమ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు టి.డి.పి. నాయకులు,కార్యకర్తలు విశ్వనాథ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తె.దే.పా.మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ,జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్,తె.దే.పా. సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు,టి.డి.పి. కులశేఖర్ నాయుడు, పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ,బి.సి. సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, మైనార్టీ అధ్యక్షుడు సుబహాన్,దాసరి రామచంద్ర,బద్దెల రాముడు,నరసింహ చౌదరి, గుండా నారాయణ స్వామి,సెల్ పాయింట్ చాంద్ భాషా,రహంతుల్లా, ఫైబర్ చందు,మాయకుంట్ల నారాయణస్వామి,నంద్యాల రంగస్వామి, కూన వెంకటస్వామి,గన్నెరమేష్, కోటవీధి షేక్షా,తెల్లాకులకేశవ, పూలతోటరవి,బోయ పాండు,మేకల రామాంజినేయులు, రాజు,వంకం రాజు మరియు విశ్వనాథ్ అభిమానులు తిరుమలేష్,శివకోటి, రాజబాబు,కార్తీక్, యువరాజ్,కుమార్,గిల్లి, వెంకటాద్రి, రాజశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్వరలో త్రాగు నీరు , కరెంటు సమస్య పరిష్కరిస్తాం

### మండల తెలుగుదేశం నాయకులు



యాడికి డిసెంబర్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి టౌన్ రాఘవేంద్ర కాలనీ



లో నీటి సమస్య , కరెంటు సమస్య అధికంగా ఉంది అని కంప్లైంట్ రావడంతో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని కాలనీ



వాసులకు యాడికి మండల టిడిపి కన్వీనర్ దడియాల ఆదినారాయణ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, సుభహాన్ వెంకటస్వామి, వంకం నాగరాజు, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి ,పెయింటర్ విజయ్ ,వసంతం ఉదయ్ కుమార్, కళ్ళెముని ,మహమ్మద్ రఫీ ,బడే వలి , షేక్షావలి ,ఆంజనేయులు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## లికట్ల రంగారావు సన్మానించిన శ్రీవారి ఎస్టేట్స్ సిఎండి

### అన్నం వీర ప్రసాద్.



వైరా నేటి శుభోదయ: ఖమ్మంలోని శ్రీవారి ఎస్టేట్స్ సిఎండి అన్నం వీరప్రసాద్ ఆహ్వానం మేరకు స్థానిక ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలోని వారి ఆఫీసుకు విచ్చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు శ్రీవారి ఎస్టేట్స్ సిఎండి అన్నం. వీర ప్రసాద్ మరియు రేచర్ల రాము ఘనంగా సన్మానించడం జరిగింది. ఖమ్మంలో రియల్ ఎస్టేట్ రంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలకు వారి వెంచర్ల నందు ప్లాట్ల రేట్లు అందుబాటులో ఉంచుతూ ప్రజల మనలను పొందుతున్న అన్నం వీర ప్రసాద్ గారు మరి ఎంతో రియల్ ఎస్టేట్ రంగంలో ఎదగాలని కట్ల రంగారావు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేచర్ల నాగేశ్వరరావు,రేచర్ల రాముడు, కట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కళాశాల విద్యార్థులకు

## యూనిఫామ్ ల అందచేత

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేసిన వైరా ఎస్సై పి రామారావు



వైరా నేటి శుభోదయ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన తమ తల్లిదండ్రులైన కీ. శే పుష్పాల జగన్నాధం బి ఇందిరమ్మల జ్ఞాపకార్థం వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు మరియు కుటుంభ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు( ఏకరూప దుస్తులు) ఉచితముగా అందించారు.వైరా ప్రభుత్వజూనియర్ కళాశాల లో ప్రధమ, ద్వితీయ సంవత్సరము చదువుతున్న 70 మంది నిరుపేద విద్యార్థులకు 50 వేలతో ఏకరూప దుస్తులు (యూనిఫామ్) కొని వారికి అందచేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ పి రామారావు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తమ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కావాలని విజ్ఞప్తి చేయగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలములో నిర్వహిస్తున్నామని అందులో భాగముగా ఈరోజు వైరా లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు తమ కుటుంభ సభ్యుల ఆధ్వర్యములో అందించామని, ప్రభుత్వ, పాఠశాలలో, కళాశాలలో చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ కుటుంబము అండగా ఉంటుందని.విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భముగా తాము అడిగిన వెంటనే పేద విద్యార్థులకు యూనిఫామ్ లు అందించిన వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ జన్మదినం సందర్భంగా చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి డిసెంబర్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని కోన రోడ్డులో గల చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ జన్మదినం సందర్భంగా విశ్వనాథ్ అభిమానులు వృద్ధులచే కేక్ కటింగ్ చేయించి, అనంతరం వృద్ధులకు



చక్కటి విందును ఏర్పాటు చేసినారు. విశ్వనాథ్ కు పెద్దల ఆశీస్సులు ఉండాలని, ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని పెద్దలకు అన్నదానం చేయడం జరిగిందని



తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ శిఖరాలను అధిరోహించాలని విశ్వనాథ్ ఆయురారోగ్యాలతో అన్నివేళలా సంతోషంగా గడపాలని ఆశ్రమంలోని వృద్ధులు ఆ దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బాలయ్య, రామమోహన్, సత్య మరియు విశ్వనాథ్ అభిమానులు, తిరుమలేష్, శివకోటి, రాజబాబు,కార్తీక్, యువరాజ్,కుమార్, గిల్లి,వెంకటాద్రి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు...

## సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్



నేటి వాస్తవాలు డిసెంబర్ 20 శేరి లింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: హాఫీజ్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ క్రిస్మస్ పండుగ సందర్భంగా సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ వారి గృహ సముదాయంలో నిర్వహించిన గ్రాండ్ సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఆనందం కలగాలని కోరారు. ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవ సోదర సోదరీమణులకు యేసు క్రీస్తు వారు ఆనందాన్ని, ప్రేమ తో పాటు ఆయన ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు సుదేశ్ కుమార్, పాస్టర్ రమేష్, సీ ఐ శ్యామల వెంకటేష్ డబుల్ బెడ్ రూమ్స్ అసోసియేషన్ సభ్యులుశ్యామ్, సాగర్ , శ్రావణ్, మోజెస్, దేవరాజు , హనుమంత్, రాజు, నర్సింలు, చంద్ర, సిగయ, కుర్మయ్య,మహిళలు, డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఆర్టీఏ కార్యాలయం పై ఏసీబీ షాక్

### 70 వేల నగదు, 15 మంది ఏజెంట్లు అదుపులో

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రవాణాశాఖ (ఆర్ టిఏ ) కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్రమ ధన లావాదేవీలపై అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆఫీసు ప్రాంగణాన్ని ఖచ్చితంగా సోదాలు చేశారు.

### దాడులలో ఏం జరిగిందంటే

కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 15మంది ప్రైవేటు ఏజెంట్లు అదుపులోకి తీసుకున్నారు. ఏజెంట్ల వద్ద నుంచి రూ.70,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆర్సీ కార్డులు, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు పెట్టుకున్నట్లు తెలిపారు. ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, మరిన్ని పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్న ఏసీబీ టీమ్. రవాణాశాఖలో జరిగే లావాదేవీలకు సంబంధించి లంచాల డిమాండ్ ఉంటుందన్న ఫిర్యాదులపై విచారణను వేగవంతం చేస్తున్నట్లు ఏసీబీ సమాచారం.

### ప్రజలకు హెచ్చరిక, ఫిర్యాదు చేయండి

లంచం డిమాండ్ చేసే ఏ ప్రభుత్వ శాఖ అధికారులు ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి పై అవగాహన పెంచేందుకు డిసెంబర్ 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం ఆర్ టిఏ లో జరిగిన ఈ దాడులతో అక్రమ దళారుల వ్యవస్థపై కఠిన చర్యలు ప్రారంభమైనట్టే కనిపిస్తోంది.

## నాచారం రోడ్డుకు మహర్దశ

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో నాచారం నుంచి జూలూరు పాడు రోడ్డుకు రూ 43 కోట్లు మంజూరు చేశారు. ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధి చెందిన నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళే భక్తులకు రవాణా సౌకర్యం మెరుగు పరిచేలా మంత్రి తుమ్మల చొరవతో ప్రభుత్వం రహదారి విస్తరణకు రూ 43 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. నాచారం ఒంటి గుడిసె మీదుగా జూలూరుపాడు వరకు పీ.డబ్ల్యూ.డి రోడ్డు ను వెడల్పు చేస్తూ నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి అనుసంధానించే రోడ్డును ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేసేందుకు పరిపాలన అనుమతులు ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి నాచారం గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి చట్టాన్ని ట్రంప్ చట్టం అని కూడా పిలవొచ్చు



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సంబంధాలను పునరుద్ధరించే లక్ష్యంతో శాంతి బిల్లు కింద అణు నష్టానికి పౌర బాధ్యత చట్టం 2010లోని కీలక నిబంధనలు కేంద్రం తొలగించిందని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ శనివారం ఆరోపించారు. అందుకే శాంతి చట్టాన్ని.. ట్రంప్ చట్టం అని కూడా పిలవచ్చని ఆయన అన్నారు. కాగా, ఈ సందర్భంగా అమెరికా జాతీయ రక్షణ చట్టాన్ని జైరాం రమేశ్ ఎత్తిచూపారు. 'అమెరికా ఆర్థిక సంవత్సరం 2026 కోసం జాతీయ రక్షణ అధికార చట్టంపై అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే సంతకం చేశారు. ఈ చట్టం 3,100 పేజీలు ఉంది. 1912వ పేజీలో అణు బాధ్యత నియమాలపై అమెరికా, భారత్‌ల మధ్య ఉమ్మడి అంచనాకు సంబంధించిన ప్రస్తావన ఉంది అని రమేష్ నొక్కి చెప్పారు. అందుకే ఈ వారం ప్రారంభంలో ప్రధాన మోడీ పౌర అణు నష్ట పౌర బాధ్యత చట్టం 2010లోని కీలక నిబంధనలను తొలగించే శాంతి బిల్లును పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టారో ఇప్పుడు తెలుస్తుంది. శాంతిని ఒకప్పుడు మంచి స్నేహితుడైన ట్రంప్‌తో పునరుద్ధరించడమే దీని ఉద్దేశం. దీన్ని శాంతి చట్టం.. ట్రంప్ చట్టం, రియాక్టర్ వినియోగం, నిర్వహణ వాగ్దాన చట్టం అని పిలుస్తారు అని రమేష్ అన్నారు. అందుకే శాంతి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి.. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే కేంద్రం ఈ బిల్లును ఆమోదింపజేసుకుందని ఆయన ఆరోపించారు. అణుశక్తిని శాంతియుతంగా ఉపయోగించుకోవడంపై అమెరికా, భారత్ ప్రభుత్వం అక్టోబర్ 10, 2008న వాషింగ్టన్‌లో సంతకం చేశాయి.

## 'వారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు'



పెరవలి (తూర్పు గోదావరి) : 'ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు.' అని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి పవన్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని అన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా రూ.1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైసిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారని, వైసిపి అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు అని చెప్పారు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది అని అన్నారు. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు అని చెప్పారు. 'ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు.' అని హెచ్చరించారు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడు అని అన్నారు. వైసిపి రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.

## డిసెంబర్ 24న శ్రీహరికోట నుంచి అమెరికా భారీ శాటిలైట్ ప్రయోగం



సూళ్లూరుపేట (తిరుపతి) : భారత అంతరిక్ష చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీహరికోట నుంచి అమెరికా భారీ శాటిలైట్ ప్రయోగం డిసెంబర్ 24 న బుధవారం ఉదయం 8.54 గంటలకు జరగనుంది. దేశ శాస్త్రీయ సామర్థ్యాన్ని ప్రపంచానికి ఘనంగా చాటే ఈ చారిత్రక అంతర్జాతీయ ప్రయోగం జరగనుండగా శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. భారత ప్రభుత్వ రంగ సంస్థ న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ బాధ్యతగా నిర్వహిస్తున్న ఈ మిషన్ ద్వారా అమెరికాకు చెందిన భారీ వాణిజ్య శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను భూమి చుట్టూ నిరంతరం పరిభ్రమించే కక్షలోకి విజయవంతంగా ప్రవేశపెట్టనున్నారు. భారతదేశంలో అత్యంత శక్తివంతమైన గగన్ యాన్ శ్రేణికి చెందిన ఎల్ బి ఎం 3 రాకెట్ ద్వారా నిర్వహించనున్న ఈ ప్రయోగాన్ని ఎల్విఎం 3 ఎం 6 మిషన్ గా పిలుస్తున్నారు. రెండో ప్రయోగం వేదిక నుంచి చేపట్టనున్న ఈ మిషన్ లో ప్రయోగించబడే శాటిలైట్ బరువు సుమారు 6,500 కిలోలు.ప్రపంచ వ్యాప్తంగా సాధారణ స్మార్ట్ ఫోన్ లకు నేరుగా హై స్పీడ్ సెల్యూలర్ బ్రాడ్ బ్యాండ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శాటిలైట్ ను రూపొందించారు. దాదాపు 2400 చదరపు అడుగుల విస్తీర్ణం గల అత్యాధునిక కమ్యూనికేషన్ అరేలు ఇందులో ఉండటం విశేషం.ఎర్త్ ఆర్బిట్ లో ఇప్పటివరకు ప్రయోగించిన వాణిజ్య శాటిలైట్ లలో ఇదే అతి పెద్ద ప్రయోగంగా నిలవనుంది. ప్రతి కవరేజ్ ప్రాంతంలో గరిష్టంగా 120 వేగం అందించే సామర్థ్యం ఈ శాటిలైట్ కు ఉంది. ఒకప్పుడు ఇతర దేశాల సహకారం పై ఆధారపడిన భారత అంతరిక్ష కార్యక్రమం నేడు అమెరికా వంటి అగ్రశ్రేణి దేశాల శాటిలైట్లను స్వదేశీ రాకెట్ ద్వారా ప్రయోగించే స్థాయికి ఎదగడం దేశ శాస్త్రీయ శక్తికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తోంది. ఈ మిషన్ ద్వారా అంతర్జాతీయ వాణిజ్య అంతరిక్ష రంగంలో భారత్ విశ్వసనీయత మరింత పెరిగి ప్రపంచంలో భారత స్థానం మరింత బలపడనుంది.

## విద్యారంగాన్ని భ్రస్టు పట్టిస్తున్న కూటమి నాయకులు

రాజమహేంద్రవరం సిటీ : కూటమి నాయకులు విద్యారంగాన్ని భ్రస్టుపట్టిస్తున్నారని వైసిపి నాయకుడు, మాజీ ఎంఎల్‌ఏ జక్కంపూడి రాజా విమర్శించారు. శనివారం రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్‌లోని తన స్వగృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి పార్టీల్కెన తెలుగుదేశం, జనసేన పార్టీలకు ప్రచారయావ ఎక్కువైందని విమర్శించారు. గత వైసిపి హాయాంలో నన్నయ్య ఆదికవి యూనివర్సిటీ ప్రాగణంలో నిర్మించిన ఇంజనీరింగ్ విభాగం భవనాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినట్లుగా ఆర్భాటాలు చేస్తున్నారని విమర్శించారు. పాఠశాల స్థాయి నుండి యూనివర్శిటి స్థాయి వరకు తమ ప్రభుత్వం రాజకీయ జోక్యం చేయలేదన్నారు. లోకేష్ పర్యటనను పురస్కరించుకుని అర్ధరాత్రి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారని, వాటిలో గాజు గ్లాసు, సైకిల్ గుర్తులు పెట్టి పసుపు మయంగా మార్చారని విమర్శించారు. తమ ప్రభుత్వం హాయాంలో విద్యారంగాన్ని భలోపేతం చేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం సర్వనాశనం చేస్తోందన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన జరుగుతుందని, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కూటమి నేతలు రౌడీ యుజం, గుండా యుజం చెలాయిస్తూ పైశ్చాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. దేవాలయం లాంటి విద్యా సంస్థల్లో రాజకీయాలకు తావులేదని, అయితే స్థానిక ఎంఎలఏ దంపతులు ఆదికవి నన్నయ్య యూనివర్శిటిని వేదికగా వాడుకున్నారన్నారు.

# ట్రంప్ 'శాంతి'కి గ్రహణం



ఎనిమిది యుద్ధాలను ఆపానని స్వోత్కర్షకు పోతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పరువు తీసేలా ప్రపంచంలో రెండుచోట్ల మళ్లీ కుంపట్లు రాజుకున్నాయి. సుంకాలు విధిస్తానంటూ బెదిరించి రెండునెలల క్రితం ఆయన ఆగ్నేయాసియా దేశాలైన థాయ్‌లాండ్ - కంబోడియాల మధ్య సాగుతున్న యుద్ధాన్ని ఆపి సఖ్యత కుదిర్చారు. ఆ రెండింటి మధ్యా సరిహద్దు సమస్యకు శాంతియుత పరిష్కారం కుదిరిందని ఆర్భాటంగా ప్రకటించారు. తీరా అయిదురోజుల నాడు కంబోడియా మందుపాతరకు తమ సైనికుడు తీవ్రంగా గాయపడటంతో థాయ్ వైమానిక దళం దాడులు ప్రారంభించింది. ఈసారి దాదాపు పదిమంది మరణించగా వేలాదిమంది జనం ప్రాణభయంతో గ్రామాలు విడిచి పెట్టి వెళ్లిపోవాల్సి వచ్చింది. కంబోడియా సైన్యం ప్రతీకార దాడులతో థాయ్ గ్రామాల ప్రజలు కూడా ఖాళీ చేయాల్సి వచ్చింది. మొత్తానికి అటూ, ఇటూ 5 లక్షలమంది నిరాశ్ర యులయ్యారు. ఆఫ్రికాలో పరస్పరం తలపడుతున్న కాంగో-రువాండాల మధ్య కేవలం వారం క్రితం ట్రంప్ శాంతి ఒప్పందం కుదిర్చారు. కానీ అది కూడా విఫలమైంది. పర్యవ సానంగా కాంగోలోని సరిహద్దు గ్రామాలను 2 లక్షల మంది ఖాళీ చేయాల్సి వచ్చింది. రువాండా తిరుగుబాటు సంస్థ ఆ గ్రామాల్లోకి ప్రవేశించిందంటున్నారు. సమస్య మూలమేమిటో తెలుసుకోకుండా, ఇరుపక్షాలూ ఎలాంటి పరిష్కారాన్ని కోరుకుంటున్నాయో గ్రహించకుండా, అందుకు ఏర్పడుతున్న అడ్డంకులేమిటో అర్థం చేసుకోకుండా... ఒక ఫోన్ కాల్‌తో, ఒకటి రెండు బెదిరింపులతో అంతా సమసిపోతుంద నుకుంటే అవి మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉంటాయి. ట్రంప్ దౌత్యం విఫలం కావటానికి కారణం ఇదే. ఇరుగు పొరుగు దేశాల మధ్య భూభాగం గురించే ప్రధానంగా ఘర్షణలుంటాయి. థాయ్‌లాండ్-కంబోడియాల సమస్య కూడా అదే! రెండు దేశాలకూ 817 కిలోమీటర్ల పొడవునా సరిహద్దు ఉంది. ఫ్రాన్స్ దురాక్రమణలో కంబోడియా ఉండగానే వందేళ్ల క్రితం థాయ్‌లాండ్‌తో పేచీ ఏర్పడింది. 1953లో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దాన్ని పరిష్కరించుకుందామని కంబోడియా ప్రయత్నిస్తోంది. కానీ రెండువైపులా పుట్టు కొచ్చే జాతీయవాద ధోరణులు అందుకు అడ్డంకిగా మారాయి.

2008లో వివాదాస్పద భూభాగంలోని 11వ శతాబ్దం నాటి హిందూ దేవాలయాన్ని యునెస్కో ప్రపంచ వార సత్వ సంపదల జాబితాలో చేర్చినప్పుడు అది తమదేనని కంబోడియా ప్రకటించు కోవటంతో ఘర్షణలు తలెత్తాయి. వాస్తవానికి 1962లోనే ఆ భూభాగం కంబోడియా దేనని అంతర్జాతీయ న్యాయస్థానం ప్రకటించింది. కానీ అందుకు థాయ్ లాండ్ ససేమిరా అంటున్నది. మొన్న జూలైలో ఇరువైపులా 50 మంది మరణానికి దారితీసిన ఘర్షణలు రాజు కున్నప్పుడు అప్పటి థాయ్ ప్రధాని పెటోంగ్‌టార్న్ షినవత్రా, కంబోడియా మాజీ ప్రధాని హున్ సేన్‌తో జరిపిన ఫోన్ సంభాషణలు లీక్ అయ్యి ఆమె పదవి పోగొట్టు కున్నారు. తమ సైన్యం కూడా సరిగా వ్యవహరించటం లేదని ఆమె అంగీకరించటం దేశంలో పెద్ద దుమారం లేపింది. నాలుగు దశాబ్దాలు దేశాన్నేలిన హున్ సేన్ ఇప్పటికీ ప్రస్తుత ప్రధాని, తన కుమారుడు హున్ మానెట్‌ను తెర వెనక ఉండి నడిపిస్తుంటారు. ఆయనతో మాట్లా డితే తప్ప సమస్య పరిష్కారం కాదని షినవత్రా అనుకోవటం కొంప ముంచింది. తాజా వివాదం పర్యవసానంగా కంబోడియా పౌరులను దేశంలోకి రానీయ కుండా థాయ్‌లాండ్ సరిహద్దుల వద్ద అడ్డుకుంటుండగా, థాయ్ సినిమాల ప్రసారం, అక్కడి పండ్లు, కూరగాయలు, గ్యాస్, ఇంధనం రాకుండా కంబోడియా నిలిపేసింది. థాయ్-కంబోడియా ఘర్షణలైనా, కాంగో-రువాండాల కొట్లాట అయినా ప్రత్యర్థి దేశాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించినప్పుడే పరిష్కారమవుతాయి. దాదాపు అన్ని దేశాల్లోనూ అధికారం కోసం జాతీయవాద ధోరణులు రెచ్చగొట్టడం వల్ల సమస్య లొచ్చిపడుతున్నాయి. థాయ్‌లాండ్‌లో వచ్చే ఫిబ్రవరి 6న ఎన్నికలు జరగబోతున్నాయి. గతంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, దేశాన్ని రక్షించేది తామేనని చెప్పటానికి కంబో డియాపై యుద్ధభేరి మోగించటంతో పాటు పాలకపక్షం శుక్రవారం పార్లమెంటును రద్దు చేసింది. మళ్లీ ఇరుపక్షాల మధ్యా రాజీ కుదురుస్తానని ట్రంప్ చెబుతున్నా ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది.

# విజయంతో ముగింపు

**చివరి టి20లో భారత్ గెలుపు**
**30 పరుగుల తేడాతో ఓడిన దక్షిణాఫ్రికా**
**3-1తో సిరీస్ టీమిండియా సొంతం**
**16 బంతుల్లో పాండ్యా హాఫ్ సెంచరీ**

టెస్టు సిరీస్‌లో 0-2తో ఓటమి, వన్డేల్లో 2-1తో గెలుపు, ఇప్పుడు టి20ల్లో 3-1తో ఘన విజయం...సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన పోరులో భారత జట్టు ప్రదర్శన ఇది. చాలా కాలం తర్వాత ఒకే పర్యటనలో భాగంగా మూడు ఫార్మాట్‌లలో జరిగిన సిరీస్‌లలో టీమిండియా పైచేయి సాధించింది. టెస్టు సిరీస్ ఫలితం బాధపెట్టేదే అయినా ఓవరాల్‌గా 5-4తో మన జట్టు పైచేయి సాధించింది. సిరీస్ ఓడిపోయే ప్రమాదం లేని స్థితిలో చివరి టి20లో బరిలోకి దిగిన భారత్ భారీ స్కోరుతో ప్రత్యర్థికి చెక్ పెట్టింది. పాండ్యా అద్భుత బ్యాటింగ్, తిలక్ మెరుపులు ఇందులో కీలక పాత్ర పోషించాయి. డికాక్ జోరుతో సఫారీలు ఛేదన వైపు సాగినట్లు అనిపించినా అది కొన్ని ఓవర్లకే పరిమితమైంది. చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోయి ఒత్తిడిలో జట్టు చిత్తయింది. టి20ల్లో భారత్‌కు ఇది వరుసగా 8వ సిరీస్ విజయం కావడం విశేషం.

అహ్మదాబాద్: దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌ను భారత్ 3-1తో సొంతం చేసుకుంది. శుక్రవారం జరిగిన చివరిదైన ఐదో మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హార్దిక్ పాండ్యా (25 బంతుల్లో 63బీ 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), తిలక్ వర్మ (42 బంతుల్లో 73బీ 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీలు చేశారు. అనంతరం దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులకే పరిమితమైంది. క్వింటన్ డికాక్ (35 బంతుల్లో 65బీ 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించగా, వరుణ్ చక్రవర్తికి 4 వికెట్లు దక్కాయి.

### రాణించిన సామ్సన్...

భారత్‌కు సంజు సామ్సన్ (22 బంతుల్లో 37బీ 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 34బీ 6 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభం అందించారు. అభిషేక్ తనదైన శైలిలో దూకుడుగా మొదలు పెట్టగా, గిల్ గైర్హాజరులో దక్కిన అవకాశాన్ని సామ్సన్ సమర్థంగా వాడుకున్నాడు. యాన్సెన్ ఓవర్లో తొలి మూడు బంతులను అభిషేక్ ఫోర్లుగా మలచగా, చివరి బంతికి సామ్సన్ సిక్స్ బాదడంతో మొత్తం 19 పరుగులు వచ్చాయి. ఆ తర్వాత బార్ట్‌మన్ ఓవర్లో సామ్సన్ మూడు ఫోర్లు కొట్టాడు. అభిషేక్ వికెట్ కోల్పోయి పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ 67 పరుగులు చేసింది. తొలి బంతికే ఫోర్‌తో మొదలు పెట్టిన తిలక్ కూడా తన ధాటిని ప్రదర్శించడంతో స్కోరు దూసుకుపోయింది. సామ్సన్ వెనుదిరిగాక మరో సారి సూర్యకుమార్ (5) వైఫల్యం కొనసాగింది. ఈ దశలో జత కలిసిన తిలక్, హార్దిక్ ద్వయం దక్షిణాఫ్రికా బౌలర్లపై విరుచుకుపడింది. చూడచక్కటి ఫోర్లు కొట్టిన తిలక్ 30 బంతుల్లో అర్ధసెంచరీని అందుకున్నాడు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 44 బంతుల్లోనే 105 పరుగులు జోడించి స్కోరును 200 దాటించారు. చివర్లో దూబే (10 నాటౌట్) కూడా సిక్స్, ఫోర్‌తో తాను ఓ చేయి వేశాడు.

### డికాక్ అర్ధ సెంచరీ...

భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికాకు డికాక్ మెరుపు ఆరంభాన్ని ఇస్తూ అద్భుత షాట్లతో చెలరేగిపోయాడు. అర్ష్ దీప్ తొలి ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టిన అతను...అతని తర్వాతి ఓవర్లో మరో మూడు ఫోర్లు, సిక్స్ బాదడం విశేషం. పవర్‌ప్లే సఫారీ టీమ్ కూడా సరిగ్గా 67 పరుగులే సాధించింది. హెన్‌డ్రిక్స్ (13) వెనుదిరిగాక 30 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న డికాక్‌కు మరో ఎండ్‌లో బ్రెవిస్ (17 బంతుల్లో 31బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అండగా నిలిచాడు. పాండ్యా బౌలింగ్‌లో బ్రెవిస్ వరుసగా 4, 6, 4 కొట్టడం విశేషం. 10.1 ఓవర్లలో 120/1తో దక్షిణాఫ్రికా పటిష్టంగా కనిపించింది. అయితే ఆ తర్వాత ఒక్కసారిగా కథ మారిపోయింది. డికాక్, బ్రెవిస్ రెండు పరుగుల వ్యవధిలో వెనుదిరిగాక ఇన్నింగ్స్ కుప్పకూలింది. మిగతా బ్యాటర్లలో ఎవరూ నిలవలేకపోయారు.




### ఆ 16 బంతులు...

తొలి బంతికే సూపర్ సిక్స్...మెరుపు వేగంతో దూసుకొచ్చిన బంతి భుజానికి తగలడంతో కెమెరామన్ అల్లాడిపోయాడు. టీమ్ ఫిజియో వెళ్లి చికిత్స చేయాల్సి వచ్చింది. అలా మొదలైన హార్దిక్ పాండ్యా ఇన్నింగ్స్ అంతే విధ్వంసకరంగా సాగింది. తాను ఎదుర్కొన్న తర్వాతి రెండు బంతుల్లో సింగిల్, ఫోర్ కొట్టిన పాండ్యా... లిండే వేసిన 14వ ఓవర్లో వరుస బంతుల్లో 4, 6, 6, 4 బాదాడు. ఇంత పెద్ద మైదానంలో అతను కొట్టిన భారీ సిక్స్‌లు బౌండరీకి దగ్గర్లో కాకుండా ఎక్కడో గ్యాలరీల్లో పడ్డాయంటే ఆ వాడి ఎలాంటిదో అర్థమవుతుంది. తర్వాతి ఐదు బంతులు కాస్త జాగ్రత్తగా ఆడుతూ 7 పరుగులే రాబట్టినా...బాష్ ఓవర్లో మళ్లీ జోరు కనిపించింది. ఈ ఓవర్లో వరుసగా 6, 4 కొట్టిన అతను అదే ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్స్ బాదడంతో 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తయింది.

### స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: సామ్సన్ (బి) లిండే 37బీ అభిషేక్ (సి) డికాక్ (బి) బాష్ 34బీ తిలక్ (రనౌట్) 73బీ సూర్యకుమార్ (సి) మిల్లర్ (బి) బాష్ 5బీ పాండ్యా (సి) హెన్‌డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 63బీ దూబే (నాటౌట్) 10బీ జితేశ్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 9బీ మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 231.

వికెట్ల పతనం: 1-63, 2-97, 3-115, 4-220, 5-227.

బౌలింగ్: ఎన్‌గిడి 4-0-29-0, యాన్సెన్ 4-0-50-0, బార్ట్‌మన్ 3-0-39-1, బాష్ 3-0-44-2, ఫెరీరా 2-0-20-0, లిండే 4-0-46-1.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (సి) అండ్ (బి) బుమ్రా 65 హెన్‌డ్రిక్స్ (సి) దూబే (బి) వరుణ్ 13 బ్రెవిస్ (సి) సుందర్ (బి) పాండ్యా 31బీమిల్లర్ (సి) సామ్సన్ (బి) అర్ష్ దీప్ 18 మార్‌క్రమ్ (ఎల్బీ) (బి) వరుణ్ 6 ఫెరీరా (బి) వరుణ్ 0 లిండే (బి) వరుణ్ 16 యాన్సెన్ (సి) సామ్సన్ (బి) బుమ్రా 14 బాష్ (నాటౌట్) 17 ఎన్‌గిడి (నాటౌట్) 7 ఎక్స్‌ట్రాలు 14 మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 201.

వికెట్ల పతనం: 1-69, 2-120, 3-122, 4-135, 5-135, 6-154, 7-163, 8-177.

బౌలింగ్: అర్ష్ దీప్ 4-0-47-1, సుందర్ 4-0-30-0, బుమ్రా 4-0-17-2, వరుణ్ 4-0-53-4, పాండ్యా 3-0-41-1, 1-0-13-0.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు.. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి..

ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మామిడి, నేరేడు..

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

### ఉసిరి, మారేడు..

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.



### పనస, వాక్కాయలు..

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# హెడ్ అజేయ శతకం




**356 పరుగుల ఆధిక్యంలో ఆస్ట్రేలియా**
**ఆసీస్ రెండో ఇన్నింగ్స్ 272/4**
**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 286 ఆలౌట్**
**'యాషెస్' మూడో టెస్టు**

అడిలైడ్: ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టు మరో విజయానికి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఓపెనర్ ట్రవిస్ హెడ్ (196 బంతుల్లో 142 బ్యాటింగ్‌బీ 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీతో చెలరేగడంతో ఆస్ట్రేలియా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి 2-0తో ఆధిక్యంలో ఉన్న ఆతిథ్య ఆస్ట్రేలియా... మూడో టెస్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 66 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. మిడిలార్డర్ నుంచి ఓపెనర్‌గా ప్రమోషన్ దక్కించుకున్న హెడ్... ఈ సిరీస్‌లో రెండో సెంచరీ ఖాతాలో వేసుకోవడంతో ఆసీస్ భారీ స్కోరు చేసింది. మరో ఓపెనర్ జాక్ వెదరాల్డ్ (1), మార్నస్ లబుషేన్ (13), కామెరాన్ గ్రీన్ (7) విఫలం కాగా... తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో అలెక్స్ కేరీ (91 బంతుల్లో 52 బ్యాటింగ్‌బీ 4 ఫోర్లు) అజేయ అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. ఉస్మాన్ ఖ్వాజా (51 బంతుల్లో 40బీ 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు.

మరో వైపు నుంచి వికెట్లు పడుతున్నా... హెడ్ మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడుతూ పాడుతూ పరుగులు సాధించాడు. మంచి బంతులను గౌరవిస్తూనే... చెత్త బంతులను బౌండరీలకు తరలించాడు. 72 బంతుల్లో హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న హెడ్... 146 బంతుల్లో శతకం తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే తనకు అలవాటైన రీతిలో గాల్లోకి ఎగిరి సంబరాలు చేసుకునే హెడ్... ఈసారి మాత్రం అందుకు భిన్నంగా పిచ్‌ను ముద్దాడి ఆనందంలో మునిగిపోయాడు. సెంచరీకి ఒక పరుగు ముందు హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను గల్లీలో హ్యారీ బ్రూక్ వదిలేశాడు. ఆ తర్వాత కొన్ని ఉత్కంఠ క్షణాలు ఎదుర్కొన్న హెడ్ ఎట్టకేలకు సెంచరీ పూర్తిచేసుకున్నాడు. టెస్టుల్లో అతడికిది 11వ శతకం. అబేధ్యమైన ఐదో వికెట్‌కు కేరీతో కలిసి హెడ్ 122 పరుగులు జోడించాడు.

చేతిలో 6 వికెట్లు ఉన్న ఆస్ట్రేలియా.... తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 85 పరుగులతో కలుపుకొని ఓవరాల్‌గా 356 పరుగుల ముందంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో మరో రెండు రోజుల ఆట మిగిలుండగా... శనివారం మరింత స్కోరు చేసి ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని నిలపాలని ఆసీస్ భావిస్తోంది.

### స్టోక్స్-ఆర్చర్ రికార్డు భాగస్వామ్యం...

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 213/8తో శుక్రవారం మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ చివరకు 87.2 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (198 బంతుల్లో 83బీ 8 ఫోర్లు) పట్టుదలగా పోరాడగా... జోఫ్రా ఆర్చర్ (105 బంతుల్లో 51బీ 5 ఫోర్లు, 1 సిక్స్) కీలక హాఫ్‌సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో స్టోక్స్ 159 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. టెస్టుల్లో అతడికిదే నెమ్మదైన అర్ధ శతకం. ఈ జోడీ తొమ్మిదో వికెట్‌కు రికార్డు స్థాయిలో 106 పరుగులు జోడించడంతో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో ఎక్కువ ఆధిక్యం దక్కలేదు. ఒక్కసారి స్టోక్స్ అవుట్ అయ్యాక... ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎక్కువ సమయం పట్టలేదు. ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్, బోలాండ్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

# టీ20 ప్రపంచప్‌కు జట్టును ప్రకటించిన బీసీసీఐ..! ఐసీసీ ఈవెంట్ నుంచి శుభ్‌మన్ గిల్ అవుట్..!

వచ్చే ఏడాది భారత్-శ్రీలంక వేదికగా జరుగనున్న టీ20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రధాన కార్యాలయంలో జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో జట్టును ఎంపిక చేసింది. ఇదే జట్టు జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో కూడా ఆడనుంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ 2024లో దక్షిణాఫ్రికాను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. ఈ ఇది టోర్నమెంట్ 10వ ఎడిషన్. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు ఏ జట్టు కూడా టైటిల్‌ను నిలబెట్టుకోలేకపోయాయి. సొంత గడ్డపై ఈ రికార్డును బద్దలు కొట్టాలని టీమిండియా కృతనిశ్చయంతో ఉన్నది. టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో శుభ్‌మన్ గిల్ దూరమయ్యాడు. మొన్నటి వరకు వైస్ కెప్టెన్‌గా కొనసాగిన గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ఫామ్ లేమితో గిల్ ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్, రింకు సింగ్ జట్టులోకి తిరిగి వచ్చారు. ఇషాన్ చివరిగా 2023 నవంబర్ 28న ఆస్ట్రేలియాపై భారత్ తరపున చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత ఇషాన్ దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపికయ్యాడు. కానీ అక్కడ ఒక్క మ్యాచ్ కూడా ఆడే ఛాన్స్ రాలేదు. పర్యటన మధ్యలోనే ఇషాన్ తిరిగి స్వదేశానికి వచ్చాడు. దేశవాళీ క్రికెట్ కంటే ఐపీఎల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాడన్న విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే జాతీయ జట్టులో చోటు కోల్పోయాడు. తాజాగా రెండేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. రింకు సింగ్ చివరిసారిగా ఆసియా కప్‌లో ఆడాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో మాత్రం చోటు దక్కలేదు. శుభ్‌మన్ గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌ను టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. అక్షర్ గతంలో కూడా టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వాస్తవానికి ఈ సారి ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ జట్టులోకి తిరిగి వచ్చాడు. కిషన్ ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్‌లో 101 పరుగులు చేశాడు. టోర్నమెంట్ మొత్తం అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించాడు. ఇషాన్ చేరికతో జితేష్ శర్మ చోటు కోల్పోయాడు. సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు. జట్టును ప్రకటించే సమయంలో అజిత్ అగార్కర్ మాట్లాడుతూ సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా కొనసాగుతాడని తెలిపాడు. గిల్ జట్టులో లేకపోవడంతో అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. శాంసన్, అభిషేక్ ఓపెనింగ్ జోడీ అద్భుతంగా ఉంటుంది. గతంలో ఇద్దరు ఓపెనర్లుగా వచ్చి పరుగుల వరద పారించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదవ టీ20లోనూ ఇదే దృశ్యం కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ జరుగనున్నది. భారత్-శ్రీలంక సంయుక్తంగా టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇప్పటికే ఐసీసీ వేదికలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. టీమిండియా టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది. అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది.

### టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకూ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ఇషాన్ కిషన్, వరుణ్ చక్రవర్తి.










Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620